విశాలాంధ్ర

ప్రకాశం
బాపట్ల

శనివారం 23 ఆగస్టు 2025 8 పేజీలు

ఎరుపెక్కిన ఒంగోలు

- సీపీఐ రాష్ట్ర మహాసభలకు సర్వం సిద్ధం
- విస్తృత ఏర్పాట్లు చేసిన ఆహ్వాన సంఘం
- నేడు భారీ ప్రదర్శన, బహిరంగ సభ
- 24,25 తేదీలలో ప్రతినిధుల సభ
- హాజరు కానున్న సీపీఐ అగ్రనేతలు డి.రాజా, కె.నారాయణ, రామకృష్ణ
- ఆకట్టుకుంటున్న ప్రజానాట్యమండలి కళా రూపాలు
- ఏర్పాట్లను పరిశీలించిన కె.రామకృష్ణ, ఈశ్వరయ్య

విశాలాంధ్ర బ్యూరో-ఒంగోలు : భారత కమ్యూనిస్టు పార్టీ 28వ రాష్ట్ర మహాసభలకు ఒంగోలు ముస్తాబైంది. నేటి నుంచి మూడు రోజుల పాటు రాష్ట్ర మహాసభలకు ఒంగోలు ఆతిథ్యం ఇవ్వనుంది. మహాసభల ఏర్పాట్లను ఆహ్వాన సంఘం నాయకులు సర్వం సిద్ధం చేశారు. ఒంగోలులో ఎర్ర తోరణాలు, ఫ్లెక్సీలు, తోరణాలతో ముస్తాబు చేశారు. భారత కమ్యూనిస్టు పార్టీ శతజయంతి ఉత్సవాలను జరుపుకుంటున్న నేపథ్యంలో ప్రతిష్టాత్మకంగా జరగనున్న ఈ మహాసభలను ఆహ్వాన సంఘం ప్రతిష్టాత్మకంగా తీసుకుంది. నేడు నెల్లూరు బస్టాండ్‌లోని మునిసిపల్ హైస్కూల్ గ్రౌండ్ నుంచి కలెక్టరేట్ ట్రంక్‌రోడ్డు మీదుగా బాపూజీ కాంప్లెక్స్ ఆర్టీసి బస్టాండ్ మీదుగా కొత్త కూరగాయల మార్కెట్ సమీపంలో ఉన్న మునిసిపల్ గ్రౌండ్ వరకు భారీ ప్రదర్శన నిర్వహించనున్నారు. అనంతరం బహిరంగ సభ జరగనుంది. ఈ సభకు జాతీయ ప్రధాన కార్యదర్శి డి.రాజా, జాతీయ కార్యదర్శి కె.నారాయణతో మిగతా 2 లో ...

సాహిత్యంతో పాటు దేశభక్తి, విజ్ఞాన ప్రదర్శనలు

విశాలాంధ్ర-ఒంగోలు : ఒంగోలులో జరుగుతున్న మూడవ పుస్తక మహోత్సవం ఎనిమిదవ రోజు శుక్రవారం విద్యార్థులు, తల్లిదండ్రులు, రచయితల సందడితో కొనసాగింది. పాఠకుల స్పందనతో పుస్తక స్టాల్స్ వద్ద రద్దీ నెలకొంది. కథల పుస్తకాలు, రంగుల పుస్తకాలు, యాక్టివిటీ పుస్తకాలు, నవలల కోసం ప్రజలు ఉత్సాహంగా పుస్తకాలను కొనుగోలు చేశారు.

దేశభక్తి గీతాలు, విజ్ఞాన ప్రదర్శన : మధ్యాహ్నం 3 గంటలకు సుమారు 80 మంది పాఠశాల విద్యార్థులు పాల్గొన్న దేశభక్తి గీతాల పోటీ ఉత్సాహంగా సాగింది. సాయంత్రం 5 గంటలకు జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో విద్యార్థుల కోసం పలు సైన్స్ ప్రయోగాలు ప్రదర్శించారు. ఈ ప్రదర్శన పిల్లలను ఎంతగానో ఆకట్టుకుంది.

విశాలాంధ్ర ప్రచురణల పుస్తకావిష్కరణ : సాయంత్రం 6 గంటలకు, విశాలాంధ్ర పబ్లిషింగ్ హౌస్ వారి రెండు పుస్తకాలను ఆవిష్కరించారు. వివిన మూర్తి గారి "వాడూ... నేనూ" మరియు డా. దేవరాజు మహారాజు రచించిన "హిందుత్వ సింహాసనంపై అబద్ధాల చక్రవర్తి" పుస్తకాలు విడుదలయ్యాయి. ఈ కార్యక్రమానికి విశాలాంధ్ర పబ్లిషింగ్ హౌస్ సంపాదకులు మిగతా 2 లో ...

సఖి వన్ స్టాప్ సెంటర్ సేవలు సద్వినియోగం చేసుకోవాలి

7 లో..

100 ఉపన్యాసాల కన్నా

పాట శక్తివంతం

- ప్రజా కళాకారులు దేశంలోని రుగ్మతలపై, మతోన్మాదంపై సాంస్కృతికోద్యమం నిర్వహించాలి
- సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కే.రామకృష్ణ పిలుపు
- ఉత్సాహవంతంగా ఏపీ ప్రజానాట్యమండలి ఒంగోలు కళా మహోత్సవాలు
- ప్రేక్షకులను ఉర్రూతలూగించిన ప్రజా వాగ్గేయకారులు గోరేటి వెంకన్న, ఏపూరి సోమన్న
- ప్రత్యేక ఆకర్షణగా నిలిచిన సినీ హీరోలు మాదాల రవి, సన్నీ అఖిల్, దర్శకులు బాబ్జి

విశాలాంధ్ర బ్యూరో-ఒంగోలు : వంద ఉపన్యాసాల కన్నా ప్రజా కళాకారుని ఒక పాట ఎంతో శక్తివంతంగా ప్రజలను చైతన్య పరుస్తూ దూసుకుపోతుందని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కే.రామకృష్ణ పేర్కొన్నారు. సీపీఐ వందేళ్ళ పండుగను పురస్కరించుకొని ఒంగోలులో ఈనెల 23వ తేదీ నుండి నిర్వహిస్తున్న సీపీఐ 28వ రాష్ట్ర మహాసభల సందర్భంగా ఏపీ ప్రజానాట్యమండలి ఆధ్వర్యంలో ఈనెల 20వ తేదీ నుండి స్థానిక సీవీఎన్ రీడింగ్ రూమ్ ఆవరణంలో ఒంగోలు కళా మహోత్సవం మూడవ రోజుకు చేరుకుంది. మూడో రోజు కార్యక్రమానికి సభ అధ్యక్షులుగా ఏపీ ప్రజానాంట్యమండలి రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ ఆర్ రామకృష్ణ అధ్యక్షత వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ ఈ సందర్భంగా మాట్లాడుతూ దేశం నేడు క్లిష్ట పరిస్థితుల్లో ఉందన్నారు. ప్రపంచంలో ఏ దేశంలో లేని విధంగా దేశంలో పలు మతాలు, కులాలు, భాషలు ఉన్నాయన్నారు. ఇన్ని రకాల ప్రజలను మిగతా 2 లో ...

లోక్ అదాలత్‌ను ఉపయోగించుకోవాలి

విశాలాంధ్ర – గిద్దలూరు :
చిన్నచిన్న సమస్యలను ఆవేశపూరిత నిర్ణయాలతో కోర్టు దగ్గరికి వచ్చిన అనేక కేసులు లోక్ అదాలత్ ద్వారా పరిష్కారం అవుతుందని గిద్దలూరు సివిల్ కోర్టు జడ్జి ఓంకార్ అన్నారు. సెప్టెంబర్ 13వ తేదీన గిద్దలూరు కోర్ట్ నందు జరగబోయే జాతీయ లోక్ అదాలత్ నందు ఎక్కువ కేసులు పరిష్కారం అయ్యేలా చర్యలు చేపట్టవలసినదిగా ఆయన కోరారు. శుక్రవారం వివిధ శాఖ అధికారులతోను, రెవిన్యూ,బ్యాంక్, బిఎస్ఎన్ఎల్, మున్సిపల్ అధికారులకు గిద్దలూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి మండల న్యాయ సేవల కమిటీ చైర్మన్ ఏ.ఓంకార్ సమావేశంలో మాట్లాడారు. ప్రతి చిన్న దానికి కోర్ట్ ల వరకు వెళ్లని ప్రీలిటీగేషన్ కేసులను కూడా పరిష్కరించు కోవలసినదిగా సూచించారు. లోక్ అదాలత్ లో కోర్టులలోని అన్ని రకముల సివిల్ కేసులు, చెక్ బౌన్స్ కేసులు, భరణం కేసులు, గృహహింస కేసులు, రాజీపడదగిన క్రిమినల్ కేసులు పరిష్కరించబడతాయని తెలిపారు. ఈ అవకాశమును కక్షిదారులు అందరు సద్వినియోగం చేసుకోవలసినదిగా జడ్జి తెలిపారు. ఈ దిశగా అధికారులు న్యాయవాదులు సామాజిక క్షేమాన్ని కోరే సామాజికవేత్తలు చొరవ చూపి దశాబ్దాలుగా పెండింగ్ ఉన్న సమస్యల పరిష్కారానికి చర్యలు చేపట్టాలని ఆయన కోరారు.

శాంతియుతంగా ఉండాలి

విశాలాంధ్ర – గిద్దలూరు : గ్రామాల్లో అన్ని వర్గాల ప్రజలు శాంతియుతంగా ఉండాలని గిద్దలూరు కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి పగడాల రంగస్వామి సూచించారు. చినగానపల్లె గ్రామంలో పీర్ల పండుగ ఉత్సవాలను పురస్కరించుకొని గ్రామస్తులతో ఆయన మాట్లాడారు. గ్రామంలో పార్టీలు మతాలు కులాలకు అతీతంగా ఒకటిగా పని చేసే పీర్ల పండుగను శాంతియుతంగా జరుపు కున్నారని అదే స్ఫూర్తితో గ్రామంలోని ప్రజలందరూ కలిసి మెలిసి ఐక్యంగా ఉండాలన్నారు. చిన్న చిన్న సమస్యలు వచ్చినా శాంతియుత వాతావరణంలో గ్రామ పెద్దల మాటలు వింటూ గ్రామాభివృద్ధికి తోడ్పాటు నివ్వాలని అన్నారు. ప్రస్తుతం కులం మతంతో ముడిపెట్టి రాజకీయాలు జరుగుతున్నాయని అన్ని వర్గాల సంక్షేమాన్ని కోరే కాంగ్రెస్ ప్రజల ఆకాంక్షలను నెరవేర్చేందుకే కృషి చేస్తుందన్నారు. గ్రామాల్లో జాతరలు పీర్ల పండుగ వంటి కార్యక్రమాలు రాబోయే వినాయక చవితి పండుగలు ఎలాంటి అలజడి లేకుండా జరుపుకోవాలన్నారు.

గ్రామ అభివృద్ధికి తోడ్పాటు

విశాలాంధ్ర – గిద్దలూరు : గ్రామ అభివృద్ధికి ప్రణాళికబద్ధంగా కృషి చేయాలని గిద్దలూరు ఎంపీపీ కడప లక్ష్మీ అన్నారు. శుక్రవారం మండల పరిషత్ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఆమె మాట్లాడుతూ గ్రామాల్లో అభివృద్ధికి ముఖ్య భూమిక సర్పంచులు ఎంపీటీసీలు కార్యదర్శులు కృషిచేందుకు అవకాశం ఉందన్నారు. పి ఎ ఐ నిర్దేశించిన ప్రణాళిక ప్రకారం గ్రామాల అభివృద్ధికి కృషి చేయాలి అన్నారు. గ్రామాల అభివృద్ధికి ప్రతి ఒక్కరు కృషి చేయాలి అన్నారు. ఎంపీడీవో కార్యదర్శులు ఎంపిటిసిలు సర్పంచులు పాల్గొన్నారు.

వినాయక చవితి వేడుకలకు పోలీస్ అనుమతి తప్పనిసరి

– కనిగిరి ఎస్సై టి.శ్రీరామ్

విశాలాంధ్ర – కనిగిరి : ఈ నెల 27న జరగబోయే వినాయక చవితి పండుగను శాంతియుతంగా జరుపుకోవడానికి అన్ని ఏర్పాట్లు చేపట్టాలని కనిగిరి ఎస్సై టి శ్రీరామ్ తెలిపారు. ఈ సందర్భంగా కనిగిరి పట్టణంతో పాటు పరిసర గ్రామాల్లో వినాయక విగ్రహాలను ప్రతిష్ఠించదలచు కున్న అన్ని కమిటీలూ పోలీస్ అనుమతి తప్పనిసరిగా తీసుకోవాల్సిన అవసరం ఉందని తెలియజేశారు. ఈ నేపథ్యంలో అనుమతి తీసుకోవాలని భావిస్తున్న కమిటీ ప్రతినిధులు రేపు సాయంత్రం 5 గంటలకు కనిగిరి పోలీస్ స్టేషన్‌కు హాజరుకావాలని సూచించారు. పోలీస్ అనుమతులు ఆన్లైన్ విధానంలో మంజూరు చేస్తామని, దానికి సంబంధించిన పూర్తి వివరాలు అలాగే దరఖాస్తు ప్రక్రియపై అవగాహనను అప్పటి సమావేశంలో అందించనున్నట్లు తెలిపారు. చిన్న విగ్రహాల నుంచి పెద్ద విగ్రహాల వరకు ఎలాంటి విగ్రహాన్ని ప్రతిష్ఠించాలన్నారు.

దేశభక్తి, విజ్ఞాన ప్రదర్శనలు

(మొదటిపేజీ తరువాయి)

గద్దం కోటేశ్వరరావు అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథులుగా సీపీఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ, సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి జె.వి.వి. సత్యనారాయణ మూర్తి, విబిఎఫ్ఎస్ అధ్యక్షులు లక్ష్మయ్య, విబిఎఫ్ఎస్ కార్యదర్శి మనోహర్ నాయుడు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జె.వి.వి. సత్యనారాయణ మాట్లాడుతూ విరిన మూర్తి రచన "వాడూ... నేనూ" దళిత సమాజం ఎదుర్కొంటున్న సమస్యలను నవల రూపంలో తెలియజేస్తుందని, ఈ నవలలో వామపక్షాల చరిత్ర కూడా రచయిత చేర్చారని అన్నారు. డా. దేవరాజు మహారాజు గారి పుస్తకం "హిందుత్వ సింహాసనంపై అబద్దాల చక్రవర్తి" గురించి వక్తలు మాట్లాడుతూ, ఈ పుస్తకం ప్రస్తుత రాజకీయ పరిస్థితులను వివరిస్తూ, మోదీ ప్రభుత్వంపై, న్యాయవ్యవస్థపై విమర్శనాత్మకంగా రాసిందని అన్నారు. ఇదే ప్రాంగణంలోని మాదాల రంగారావు సాహిత్య వేదికపై మరో పుస్తకం కూడా ఆవిష్కరించబడింది.

రేపటి కార్యక్రమాలు : పుస్తక మహోత్సవంలో నేడు (శనివారం) కూడా పలు ఆసక్తికరమైన కార్యక్రమాలు జరగనున్నాయి. మధ్యాహ్నం 3 గంటలకు పాఠశాల విద్యార్థుల కోసం మైమ్ మరియు మోనో యాక్షన్ పోటీలు ఉంటాయి. సాయంత్రం 6 గంటలకు విశాలాంధ్ర పబ్లిషింగ్ హౌస్ వారి మరో రెండు పుస్తకాలు ఆవిష్కరించబడతాయి. ఆ తర్వాత, సాయంత్రం 7 గంటలకు "ప్రకాశం జిల్లా సంస్కృతి, సాహిత్యం మరియు కళారూపాలు" అనే అంశంపై ఒక చర్చా కార్యక్రమం ఉంటుంది. శ్రీ నల్లూరి వెంకటేశ్వర్లు (అన్న) అధ్యక్షత వహిస్తారు. మాదాల రవి, మద్దినేని రమేష్, చంద్ర సిద్ధార్థ వంటి ప్రకాశం జిల్లాకు చెందిన పలువురు సినిమా ప్రముఖులు ఈ చర్చలో పాల్గొంటారు.

పాట శక్తివంతం

(మొదటిపేజీ తరువాయి)

ఐక్యంగా ఉంచడంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రచించిన లౌకిక రాజ్యాంగం గొప్ప స్ఫూర్తితో నిలిచింది అన్నారు. అయితే దేశంలో అధికారంలోకి వచ్చిన మనువాదులు రాజ్యాంగానికి తూట్లు పొడుస్తూ దేశ సంపదను దోచుకుంటూ, ప్రజల మధ్య కులమతాల చిచ్చులు పెడుతూ పాలన సాగిస్తున్నదన్నారు. బిజెపిపై వామపక్ష పార్టీలు సాగిస్తున్న పోరాటంలో ప్రజా కళాకారులు కీలక పాత్ర పోషించాలని పిలుపునిచ్చారు. ప్రజలను చైతన్యవంతం చేస్తూ పాలకుల అవినీతి భాగోతాలను ఎండ కట్టాలని కోరారు. సీపీఐ రాష్ట్ర మహాసభల సందర్భంగా వెయ్యి మంది కళాకారులు వందలాది కళారూపాలతో పాల్గొనటం స్ఫూర్తిదాయకంగా నిలుస్తుంది అన్నారు. సీపీఐ రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలని ఈ సందర్భంగా ప్రజలకు పిలుపునిచ్చారు. కార్యక్రమానికి మరో ముఖ్యఅతిథిగా సినీ హీరో మాదాల రవి మాట్లాడుతూ దేశంలో జాతీయ పార్టీలు, ప్రాంతీయ పార్టీలు అనేకం ఉన్నప్పటికీ ప్రపంచవ్యాప్తంగా ఉన్న ఏకైక పార్టీ కమ్యూనిస్టు పార్టీ అన్నారు. దేశంలోని అన్ని కమ్యూనిస్టు పార్టీలు, అభ్యుదయవాదులు ఐక్యంగా నిలిచి పార్టీని మరింత బలోపేతం చేయాలన్నారు. ఆయుధాలు కన్నా గొప్ప శక్తివంతమైనది ప్రజా కళ అన్నారు. ప్రపంచంలోని నిజమైన హీరోలు భగత్ సింగ్, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, చేగువేరా వంటి వారిని పేర్కొన్నారు.

ఏపీ ప్రజానాట్యమండలి కళాకారులు, అన్న నల్లూరి వెంకటేశ్వర్లు శిష్యులు మాదాల రంగారావు, టి కృష్ణ, వందేమాతరం శ్రీనివాస్, దర్శకులు బాబ్జి వంటి వారు సినీ రంగాన్ని ఆకాశం నుండి నేలకు దించిన వారే అని గుర్తు చేశారు. దేశంలోని అన్ని కమ్యూనిస్టు పార్టీలు ఐక్యంగా నిలవాలని కోరారు. సినీ దర్శకులు బాబ్జి మాట్లాడుతూ తాము ఇంత గొప్ప స్థాయిలో ఉన్నామంటే దానికి కారణం ఏపీ ప్రజానాట్యమండలి అని గుర్తు చేశారు. ఈ సందర్భంగా ప్రజా వాగ్గేయకారులు గోరేటి వెంకన్న, ఏపూరి సోమన్న ఆట, పాట, మాట ప్రేక్షకులను మంత్రముగ్ధులను చేశాయి. ఈ కార్యక్రమంలో ఏపీ ప్రజానాట్యమండలి రాష్ట్ర అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు చంద్ర నాయక్, చిన్నం పెంచలయ్య, నాగరాజు, పిచ్చయ్య తదితరులు పాల్గొన్నారు.

ఆకట్టుకున్న కళారూపాలు :

ఈ సందర్భంగా కళాకారులు ప్రదర్శించిన కళా ప్రదర్శనలు ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకున్నాయి. పేదలదే ఎర్రజెండా రా... సిపిఐ ఎర్రజెండరా, నిండు అమాస నాడు ఓ లచ్చ గుమ్మడి, కమ్యూనిజం పిలుస్తుంది కదలిరా సోదరా, ఎర్రని జండ మ్మ మా ఎర్రని జెండా అమ్మ, ఏం ప్రజ కళాకారులం ఆంధ్రప్రదేశ్ ప్రజానాట్యమండలి మేమందరం, ఓ వందేళ్ళ చరిత్ర ఎర్ర జెండా మనదేరా, గగన కాంతిలో ఎర్రగా వంటి పాటలు ప్రేక్షకులను ఉర్రూతలూగించాయి. అలాగే తిరుపతి కళాకారుల పల్లె పల్లె ఎగరవే ఎర్రజెండా, యువతరం శివమెత్తితే, కర్నూలు జిల్లా కళాకారుల చెట్టు పేరు చెప్పి, పాడవోయి భారతీయుడా, అజేయం ఈ కమ్యూనిజం వంటి పాటలకు నృత్యాలు ప్రేక్షకుల చేత ఈలలు వేయించాయి. అలాగే సుబ్బన్న ఫ్లూటు వాయిద్యంపై పాడిన ఎర్రజెండా గుండెల్లోన ఒదిగిన వాళ్ళు రా పాట ప్రత్యేక ఆకర్షణగా నిలబడింది. అలాగే ప్రజా వాగ్గేయ కారులు గోరేటి వెంకన్న, సోమన్నల పాటలు ప్రేక్షకులను మంత్రముగ్ధులను చేశాయి.

ఎరుపెక్కిన ఒంగోలు

(మొదటిపేజీ తరువాయి)

పాటు రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ, సహాయ కార్యదర్శులు ముప్పాళ్ల నాగేశ్వరరావు, జేవీవీ సత్యనారాయణ మూర్తితో పాటు ఏఐకేఎస్ జాతీయ అధ్యక్షులు రావుల వెంకయ్య, తెలంగాణ సీపీఐ రాష్ట్ర కార్యదర్శి ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు, సీపీఐ కార్యదర్శి వర్గ సభ్యులు అక్కినేని వనజ, జి ఈశ్వరయ్యలు ప్రసంగించనున్నారు. భారత కమ్యూనిస్టు పార్టీ 100 సంవత్సరాల చరిత్రలో మొట్టమొదటి సారిగా ఒంగోలులో జరుగుతున్న రాష్ట్ర మహాసభలను జిల్లా శాఖతో పాటు ఆహ్వాన సంఘం ప్రతిష్టాత్మకంగా తీసుకొని ఏర్పాట్లను సిద్ధం చేశారు. మహాసభల విజయవంతం కావాలని ఆకాంక్షిస్తూ ఆంధ్రప్రదేశ్ ప్రజా నాట్యమండలి ఆధ్వర్యంలో ఉమ్మడి ప్రకాశం జిల్లాలో 20 మరోజుల పాటు జాతాలు నిర్వహించారు. పేద, బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతి కోసం సమసమాజ స్థాపన కోసం సమాజంలో అసమానతలు అంతరానితనానికి వ్యతిరేకంగా కమ్యూనిస్టు పార్టీ వంద సంవత్సరాల చరిత్రలో అనేక పోరాటాలు, విజయాలు ప్రతిబింబించే విధంగా వివిధ రూపాల్లో ఏర్పాట్లను చేశారు. బహిరంగ సభ వద్ద లెనిన్, భగత్‌సింగ్‌తో పాటు సీపీఐ త్యాగధనుల ఫోటోలను ఏర్పాటు చేశారు. అదే విధంగా రెండు రోజుల పాటు జరిగే ప్రతినిధుల సమావేశం ప్రాంగణంలో సీపీఐ లోగోలు, వివిధ ఫోటోలను ఎగ్జిబిషన్‌ను ఏర్పాటు చేయడం జరిగింది. రాష్ట్ర వ్యాప్తంగా 20 వేల మందితో నేడు ఒంగోలులో బహిరంగ సభ నిర్వహించనున్నారు. ఇందుకు సంబంధించి రైల్వేస్టేషన్, ఆర్టీసి బస్టాండ్, జాతీయ రహదారులపై వచ్చే ప్రతినిథులకు ఎక్కడికక్కడ పార్కింగ్ ఏర్పాట్లను ఏర్పాటు చేశారు. ఈ ర్యాలీలో పాల్గొనేందుకు వచ్చిన సీపీఐ సానుభూతి పరులు, శ్రేణులు, నాయకులకు ఎక్కడా ఎలాంటి అసౌకర్యం కలగకుండా పార్టీ శ్రేణులతో పాటు అటు అధికార యంత్రాంగం కూడా సహకరిస్తుంది.

స్థానిక ప్రజా ప్రతినిధులు, అధికారులు కూడా మహాసభల విజయవంతం కావాలని కాంక్షిస్తూ మేము సైతం అంటూ మహాసభల ఏర్పాట్లలో పాలు పంచుకోవడం అభినందనీయమని ఆహ్వానసంఘం నాయకులు తెలపుతున్నారు. పోరాటాల పురిటిగడ్డ అయిన ఒంగోలులో మొట్టమొదట మహాసభలు జరగడాన్ని జిల్లా పార్టీ శ్రేణులు ప్రతిష్టాత్మకంగా తీసుకున్నారు. కమ్యూనిస్టు పార్టీలో పనిచేసి అమరులైన వారి కుటుంబ సభ్యులు సైతం మహాసభలు మేము సైతం అంటూ మహాసభలకు తోడ్పాటు అందించడం జరిగింది. నెల్లూరు బస్టాండ్ నుంచి ఆర్టీసి బస్టాండ్ వరకు జరిగే ఈ భారీ ప్రదర్శనకు ఎక్కడికక్కడ ఎలాంటి అసౌకర్యం లేకుండా సర్వం సిద్ధం చేశారు.

ఆకట్టుకుంటున్న నృత్య రూపాలు :

భారత కమ్యూనిస్టు పార్టీ శత జయంతి ఉత్సవాలు జరుపుకుంటున్న నేపథ్యంలో ఆంధ్రప్రదేశ్ ప్రజా నాట్యమండలి కళాకారులు వివిధ రూపాల్లో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. నేడు ర్యాలీ, బహిరంగ సభ సందర్భంగా కమ్యూనిస్టు పార్టీ నూరేళ్ల పండుగ సందర్భంగా వెయ్యి మంది కళాకారులు, వంద గొంతులు, వంద డప్పులు, వంద కళారూపాలతో సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేసేందుకు సిద్ధమయ్యారు. ఒంగోలుతో పాటు శ్రీకాకుళం జిల్లా నుంచి అనంతపురం జిల్లా వరకు ఆయా జిల్లాల్లో ఉన్న ప్రత్యేక కళారూపాలను ఆయా ప్రాంతాల కళారూపాలను ర్యాలీ అగ్రభాగాన ప్రదర్శించేందుకు ఇప్పటికే ఒంగోలు చేరుకున్నారు. గత మూడు రోజుల నుంచి ఒంగోలులోని సీవీఎన్ రీడింగ్ రూంలో కళా ఉత్సవాలను నిర్వహిస్తున్నారు. శుక్రవారం జరిగిన ఈ కార్యక్రమానికి సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కె రామకృష్ణతో పాటు ప్రముఖ సినీ నటుడు మాదాల రవి, సినీ దర్శకులు బాబ్జి ప్రజా నాట్యమండలి రాష్ట్ర గౌరవాధ్యక్షులు నల్లూరి వెంకటేశ్వర్లు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. వీరితో పాటు అనేక మంది కళాకారులు తరలివచ్చారు.

బహిరంగ సభ జరిగే రూట్ మ్యాప్ :

ర్యాలీ మధ్యాహ్నం 3 గంటలకు నెల్లూరు బస్టాండ్ వద్ద గల మున్సిపల్ ఓపెన్ ఎయిర్ థియేటర్ వద్దనుండి కలెక్టరేట్, చర్చి సెంటర్, ట్రంకు రోడ్, మస్తాన్ దర్గా సెంటర్, పాత కూరగాయల మార్కెట్, అద్దంకి బస్టాండ్, కర్నూల్ రోడ్డు మీదుగా, ఆర్టీసీ బస్టాండ్, కొత్త కూరగాయల మార్కెట్ రోడ్డు గుండా ఊర చెరువులోని నూతనంగా ఏర్పాటు చేసిన సభాస్థలి వరకు సాగుతుంది. బహిరంగ సభ సాయంత్రం ఐదు గంటలకు ప్రారంభమవుతుంది. సభాస్థలికి కామ్రేడ్ గుజ్జుల యల్లమందరెడ్డి, సరళా దేవి సభా ప్రాంగణముగా నామకరణం చేయడం జరిగింది. అలాగే రాష్ట్ర మహాసభలు సంఘమిత్ర హాస్పిటల్ సమీపంలోని ఏర్పాటుచేసిన కామ్రేడ్ నల్లూరి అంజయ్య ప్రాంగణంలోని, కామ్రేడ్ పూల సుబ్బయ్య హాలులో నిర్వహించనున్నారు.

ర్యాలీలో పాల్గొనే వారికి విజ్ఞప్తి :

ర్యాలీలో పాల్గొనేందుకు రాష్ట్రం నలుమూలల నుండి, జిల్లాలోని అన్ని ప్రాంతాల నుండి హాజరయ్యే కార్యకర్తలు, కార్మికులు, శ్రమజీవులు, యువత, విద్యార్థులు, మహిళలు, ప్రజల కోసం నెల్లూరు బస్టాండ్ సమీపంలోని మున్సిపల్ ఓపెన్ ఎయిర్ థియేటర్ వద్ద ఉదయం 11 గంటల నుండి భోజనం ఏర్పాట్లు చేయబడినవి. ర్యాలీ కచ్చితంగా మధ్యాహ్నం 3 గంటల నుండి నెల్లూరు బస్టాండ్ నుండి ప్రారంభమవుతుంది. ర్యాలీలో పాల్గొనేవారు. మగవారు ఎర్ర టీ షర్టులతో, మహిళలు ఎర్ర చీరలను ధరించి హాజరు కావాలి. డప్పు కళాకారులు వారికి కేటాయించిన దుస్తులలో ప్రదర్శనలో పాల్గొనాలి. జనసేవ దళ్ వాలంటీర్లు వారి ఇన్స్ట్రక్షన్ల సూచనల మేరకు కవాతు నిర్వహించాలి. పలు ప్రాంతాల నుండి వచ్చే వాహనదారులు వారి వాహనాలను దక్షిణ బైపాస్ సమీపంలోని మినీ స్టేడియంలో పార్కు చేసుకోవాలి.

వినాయక విగ్రహాల ఏర్పాటుకు పోలీసుల అనుమతి తప్పనిసరి

తర్లుపాడు ఎస్సై బ్రహ్మనాయుడు

విశాలాంధ్ర - తర్లుపాడు : ఈ నెల 27వ తేదీన వినాయక చవితి పండుగ సందర్భంగా వినాయకుని మండపాల ఏర్పాటుకు పోలీసుల అనుమతి తప్పనిసరి అని తర్లుపాడు ఎస్సై బ్రహ్మనాయుడు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వినాయక ఉత్సవాలకు అనుమతుల కోసం ఆంధ్రప్రదేశ్ పోలీస్ శాఖ ప్రత్యేకంగా వెబ్సైట్ ప్రారంభించినట్లు తెలిపారు. మండపాల నిర్వాహకులు ఈ వెబ్సైట్ ద్వారా సింగిల్ విండో విధానంలో ఆన్లైన్లో అనుమతులు పొందవచ్చని తెలిపారు.అనుమతులు పొందటానికి ఎటువంటి రుసుము చెల్లించాల్సిన అవసరం లేదని అన్నారు. నిమజ్జనం సమయంలో క్రమశిక్షణతో ఉండి నిమజ్జన కార్యక్రమాలని నిర్వహించాలని, పై సూచనలు ప్రజలు ప్రతి ఒక్కరు తప్పకుండా పాటించి పోలీసులకు,విద్యుత్ శాఖకు,రెవెన్యూ శాఖకు సహకరించి గణేష్ పండుగను ఘనంగా నిర్వహించుకోవాలని సూచించారు.

షారోన్ బాప్టిస్ట్ చర్చ్ వార్షికోత్సవ సభలు

విశాలాంధ్ర-కొనకనమిట్ల : మండల కేంద్రమైన కొనకనమిట్లలోని బస్టాండ్ సమీపంలో గల షారోన్ బాప్టిస్ట్ మందిర 8వ వార్షికోత్సవ సభలు శుక్రవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. సంఘ కాపరి కోలా రవికుమార్ ఆధ్వర్యంలో ఉలవపాడు తెలుగు బాప్టిస్ట్ చర్చ్ సంఘ కాపరి రెవరెండ్ డాక్టర్ కోలా గిరిరమేష్ బాబు పలువురు దైవజనులు ఈ సభలను ప్రార్థన పూర్వకంగా ప్రారంభించారు. దైవజనులు గిరి రమేష్ బాబు పత్రా జగన్లు మాట్లాడుతూ నమ్ముట నీ వలన అయితే నమ్ము వానికి సమస్తము సాధ్యమని విశ్వాసమును కాపాడుకొనుచు లోకాశలను లోకములను ప్రేమించరాదని గర్వమును అహంకారాన్ని విడిచిపెట్టి కృతజ్ఞత కలిగి తగ్గింపు జీవితం జీవితం జీవించాలన్నరు. సంకాపరి కోలా రవికుమార్ మాట్లాడుతూ ఈ మహాసభలు శని ఆదివారాల్లో కూడా జరుగుతాయని దైవజనులు జాన్ బాబు, ఎన్ పాల్, జే అబ్రహం, కే ఆగస్టియన్లు వాక్య సందేశాన్ని అందించడం జరుగుతుందన్నారు. ఏ భేదం లేకుండా అందరూ ఈ సభలలో పాల్గొని ఆత్మీయ మేలులు పొందాలని కోరారు. గీతాలను ఆలపించారు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు ఈ కార్యక్రమంలో సంఘస్తులు సంఘ పెద్దలు యవ్వనస్తులు పాల్గొన్నారు.

దద్దవాడలో క్షేత్రప్రదర్శన

విశాలాంధ్ర-కొమరోలు : మండలంలోని దద్దవాడ మరియు బాదినేనిపల్లి గ్రామాల్లో ఆత్మ పథకంలో భాగంగా ప్రదర్శన క్షేత్రాలు ఏర్పాటు చేయడం జరిగింది. బాదినేనిపల్లిలో పత్తి పంటలో రసం పీల్చు పురుగుల నివారణకు జిగురు అట్టలు (పసుపు, నీలం, తెలుపు అట్టలు) ఉపయోగించుటపై ప్రదర్శన క్షేత్రం ఏర్పాటు చేసి వాటి వలన కలిగే ఉపయోగాలను వివరించారు. పసుపు రంగు జిగురు అట్టలు ఉపయోగించడం వలన పేనుబంక, ఆకు తోలుచు పురుగులు, తామర పురుగులు, పచ్చ దోమ, తెల్లదోమ మొదలైన కీటకాలను ఆకర్షించి నిర్మూలించడానికి ఉపయోగపడతాయన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ గ్రామ వ్యవసాయ, ఉద్యాన సహాయకులు మధుమోహన్, కృష్ణారెడ్డి, రైతులు పాల్గొన్నారు.

ప్రపంచ శాంతి నిర్మాణానికి ర్యాలీ

– మానవతా సంస్థ చైర్మన్ కల్లూరి రామిరెడ్డి

విశాలాంధ్ర-పామూరు : మానవతా సంస్థ ఆవిర్భావం దినోత్సవం సందర్భంగా శుక్రవారం ప్రపంచ శాంతి నిర్మాణం కొరకు పట్టణ ప్రధాన వీధుల్లో ర్యాలీ నిర్వహించడం జరిగిందని మానవతా సంస్థ చైర్మన్ కల్లూరి రామిరెడ్డి అన్నారు. ప్రపంచ శాంతి పర్యావరణ, పరిరక్షణ, మొక్కలు పెంచడం, ప్లాస్టిక్ నిషేధం, ఆరోగ్య సంరక్షణ మొదలైన విషయాలు గురించి నినాదాలతో ప్రజలను చైతన్యం చేయుటకు ర్యాలీ జరిగింది. స్థానిక మమ్మీ డాడీ సెంటర్లో మానవ హారంగా ఏర్పడి మానవత ఆశయాలను వివరించారు. కార్యక్రమంలో సంస్థ అధ్యక్షులు వెండిదండి వెంకటేశ్వర రెడ్డి, కార్యదర్శి శ్రీ తుదేడ్డి వెంకటేశ్వర రావు, ట్రెజరర్ శ్రీ మిరికల నారాయణ, తిరుపతిరెడ్డి, ముసలయ్య, మాల్యాది, వేంకటాద్రి, తోటరమేష్, రంగారెడ్డి, వెంకట కృష్ణారెడ్డి,కాకు నాగేశ్వరరావు, గాజులపల్లి వెంకటేశ్వరరెడ్డి, కారంశెట్టి వెంకటేశ్వర్లు,సత్యం, బాషా మొహిద్దీన్, గౌస్ బాషా, నరసింహం, హరికృష్ణ పాల్గొన్నారు.

100 సంవత్సరాల చరిత్రగల పార్టీ సీపీఐ

సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు దేవండ్ల శ్రీనివాస్

విశాలాంధ్ర-యర్రగొండపాలెం : 100 సంవత్సరాల చరిత్రగల పార్టీ భారత కమ్యూనిస్ట్ పార్టీ అని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు దేవండ్ల శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం స్థానిక సీపీఐ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఒంగోలు నగరంలో జరుగు సీపీఐ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలనీ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమానికి ప్రతి గ్రామం నుండి ప్రతి కుటుంబం నుండి అధిక సంఖ్యలో తరలి రావాలని పిలుపునిచ్చారు. కమ్యూనిస్ట్ పార్టీ ఆవిర్భవించిన అప్పటి నుండి నేటి వరకు అనేక ఉద్యమాలలో పాల్గొనడం జరిగిందన్నారు. తెలంగాణా సాయుధ పోరాటంలో అనేకమంది కమ్యూనిస్టులు ప్రాణాలు వదిలారన్నారు. అనేకమంది పేద ప్రజలకు భూములు పంపిణీ చేయడంలో కమ్యూనిస్టుల పాత్ర కీలకం అన్నారు. దున్నేవాడిదే భూమి అనే నినాదంతో పేదలకు భూమి హక్కు కలిపించేలా ఉద్యమించిన పార్టీకి కమ్యూనిస్ట్ పార్టీకి అన్నారు. పూలసుబ్బయ్య వెలుగొండ ప్రాజెక్టు సాధనలో సీపీఐ పార్టీ ఎనలేని కృషి చేసిందన్నారు. పూలసుబ్బయ్య వెలుగొండ ప్రాజెక్టు సాధనకు పాదయాత్రలు, పోస్ట్ కార్డు ఉద్యమాలు, సంతకాల సేకరణ వంటి ఉద్యమాలు చేయడం జరిగిందన్నారు. కార్మికులు పక్షాన అనేక ఉద్యమాలు చేయడం జరిగిందనారు. సీపీఐ 28 వ రాష్ట్ర మహాసభలలో ప్రతి ఒక్కరు పాల్గొనాలని పిలుపునిచ్చారు. బహిరంగ సభలకు సంబంధించిన కార్యాచరణ, సమీకరణ ఇప్పటికే పూర్తి అయిందని వివరించారు. కేవలం యర్రగొండపాలెం నియోజకవర్గం నుండి సుమారు 1000 మందిని తరలిస్తున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి బాణాల రామయ్య, సీనియర్ నాయకులు టీసీహెచ్ చెన్నయ్య, జిల్లా కార్యవర్గ సభ్యులు కెవి కృష్ణ గౌడ్, మండల కార్యదర్శి మన్నె సాంబశివరావు పాల్గొన్నారు.

పంచాయతీ పురోగతి 'సూచిక 2.0'పై శిక్షణ

విశాలాంధ్ర - కనిగిరి : పంచాయతీల సమగ్ర అభివృద్ధి లక్ష్యంగా ప్రభుత్వం ప్రవేశపెట్టిన పంచాయతీ పురోగతి సూచిక 2.0 2023-24 నిర్వహణపై కనిగిరిలోని ఎంపీడీవో కార్యాలయంలో శుక్రవారం ఒకరోజు శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. పంచాయతీ పురోగతి సూచిక ద్వారా గ్రామ పంచాయతీల అభివృద్ధి, పనితీరు, సామాజిక, ఆర్థిక పరిస్థితులపై అంచనాలు వేయడం ద్వారా గ్రామీణ అభివృద్ధికి దోహదపడుతుందని అధికారులు తెలిపారు. ఈ సూచిక అమలులో డేటా ఆధారిత మానిటరింగ్ కీలకమని శిక్షణలో వివరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ప్రభాకర్ శర్మ, ఎమ్మార్వో రవిశంకర్, ఎంపీపీ దంతులూరి ప్రకాశం, జడ్పీటీసీలు, ఎంపీటీసీ సభ్యులు, సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు, వ్యవసాయ శాఖ ఏడీ, అంగన్వాడీ సూపర్వైజర్లు, టీఓటీ మల్లికార్జున తదితరులు పాల్గొన్నారు.

గ్రామ అభివృద్ధి ప్రతి ఒక్కరి బాధ్యత

విశాలాంధ్ర-టంగుటూరు : గ్రామ అభివృద్ధి ప్రతి ఒక్కరి బాధ్యత అని జడ్పీటీసీ అరుణ అన్నారు. శుక్రవారం టంగుటూరు మండల పరిషత్ కార్యాలయంలో ఒక్కరోజు శిక్షణ తరగతులను గ్రామాల అభివృద్ధి కోసం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి మండల అభివృద్ధి అధికారి దేవసేన కుమారి అధ్యక్షతన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జడ్పిటిసి అరుణ పాల్గొని గ్రామాన్ని అభివృద్ధి చేసేందుకు తీసుకోవాల్సిన విషయాలను వివరించారు. సర్పంచులు పంచాయతీ కార్యదర్శులు అంగన్వాడి సూపర్వైజర్లు ఈ కార్యక్రమంలో పాల్గొని గ్రామాలలో చేయాల్సిన విషయాలను ప్రజలకు అవగాహన కలిగించి గ్రామ అభివృద్ధికి తోడ్పడాలని ఈ సమావేశంలో తెలిపారు. చెప్పిన అంశాలను ప్రజల్లోకి తీసుకొని పోయి అవగాహన కల్పించాలన్నారు.

రాష్ట్ర మహాసభలు విజయవంతం చేయాలి

సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు డి.శ్రీనివాస్

విశాలాంధ్ర-పెద్ద దోర్నాల : జిల్లా కేంద్రమైన ఒంగోలులో ఈ నెల 23వ తేదీ నా జరిగే రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలని సిపిఐ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యుడు డి శ్రీనివాస్, మరియు నియోజకవర్గ కార్యదర్శి బాణాల రామయ్య తెలిపారు. శుక్రవారం మండల కేంద్రమైన దోర్నాల్లోని ఆర్టీసీ వర్కర్స్ యూనియన్, దోర్నాల ముఠా వర్కర్స్ యూనియన్ నాయకులకు సిపిఐ పార్టీ నాయకులు కరపత్రాలు అందజేసి, ఒంగోలులో జరగబోవు సిపిఐ రాష్ట్ర మహాసభలను పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, పాల్గొని ఈ మహా సభను విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. గ్రామాల్లో కరపత్రాలు పంపిణీ చేసి ప్రచారం నిర్వహించి మాట్లాడారు.

వినాయక విగ్రహానికి ఆర్థిక సాయం

విశాలాంధ్ర-పెద్ద దోర్నాల : మండల కేంద్రమైన దోర్నాలలోని బజారుకు పిల్ల సావిడి బజార్లోని గణేష్ విగ్రహానికి సేఫ్టీ డ్రైవర్ అసోసియేషన్ అధ్యక్షులు షేక్ షేక్షావలి శుక్రవారం అసోసియేషన్ కార్యాలయంలో ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడిన షేక్షావలి సమాజంలో కుల మతాలకు అతీతంగా ప్రతి ఒక్కరూ సోదర భావంతో ముందుకు రావాలి. ఇలాంటి శుభకార్యాలకు సహాయం చేయడం నా అదృష్టంగా భావిస్తున్నాను అన్నారు. ఈ సందర్భంలో కే వెంకటేశ్వర్లు పెద్దపండు మాట్లాడుతూ ప్రత్యేకంగా అభినందిస్తూ కుల మతాలకు అతీతంగా సోదర భావంతో ఆర్థిక సహాయం అందించిన షేక్ షేక్షావలి నిజమైన ప్రజాసేవకుడు అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గద్దల అనిల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

హెచ్ఐవీ, మత్తు పదార్థాల నియంత్రణపై అవగాహన

విశాలాంధ్ర-టంగుటూరు : మదర్ ల్యాండ్ సొసైటీ స్వచంద సంస్థ ఆధ్వర్యం హెచ్ ఐ వి/ ఎయిడ్స్, మత్తు పదార్థాల వినియోగం పై అవగాహన కార్యక్రమం శుక్రవారం ఆంధ్ర ప్రదేశ్ స్టేట్ ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ, డిస్ట్రిక్ట్ ఎయిడ్స్ ప్రివెన్షన్ కంట్రోలు యూనిట్ సహకారంతో మదర్ ల్యాండ్ సొసైటీ స్వచంద సంస్థ ఆధ్వర్యంలో టంగుటూరు గవర్నమెంట్ ప్రభుత్వ జూనియర్ కాలేజీలో హెచ్ ఐ వి/ ఎయిడ్స్పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ప్రాజెక్ట్ మేనేజర్ రమేష్ బాబు మాట్లాడుతూ హెచ్ ఐ, ఎయిడ్స్, యువత మత్తు పదార్థాల వినియోగం వలన యువత భవిష్యత్తు మీద ప్రభావం ఉంటుందని వాటికి యువత దూరంగా ఉండాలని 2017ఎయిడ్స్ చట్టం గురించి హెల్ప్ లైన్ నెంబర్ 1097 ఉపయోగించి హెచ్ఐవి గురించినా సమాచారం తెలుసుకోవచ్చునని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రాజెక్ట్ మేనేజర్ పి.రమేష్ బాబు, ఓవరమదర్ ల్యాండ్ సొసైటీ స్వచంద సంస్థ ఆధ్వర్యం హెచ్ఐవి/ ఎయిడ్స్, మత్తు పదార్థాల వినియోగం పై అవగాహన కార్యక్రమం ఆంధ్ర ప్రదేశ్ స్టేట్ ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ, డిస్ట్రిక్ట్ ఎయిడ్స్ ప్రివెన్షన్ కంట్రోలు యూనిట్ సహకారంతో మదర్ ల్యాండ్ సొసైటీ స్వచంద సంస్థ ఆధ్వర్యంలో టంగుటూరు గవర్నమెంట్ ప్రభుత్వ జూనియర్ కాలేజీలో హెచ్ ఐ వి/ ఎయిడ్స్ పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ప్రాజెక్ట్ మేనేజర్ రమేష్ బాబు మాట్లాడుతూ హెచ్ ఐ, ఎయిడ్స్, యువత మత్తు పదార్థాల వినియోగం వలన యువత భవిష్యత్తు మీద ప్రభావం ఉంటుందని వాటికి యువత దూరంగా ఉండాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో ప్రాజెక్ట్ మేనేజర్ పి.రమేష్ బాబు, ఓఆర్ డబ్ల్యూ నాగకోమలి, పి.ఇ మస్తానమ్మ, కాలేజీ ప్రిన్సిపాల్, జయ మాలతి, లెక్చరర్ శ్యామ్ ప్రకాష్, శ్రీనివాసులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర epaper.visalaandhra.com శనివారం 23 । ఆగస్టు । 2025

ఎరుపెక్కిన ఒంగోలు

సీపీఐ రాష్ట్ర మహాసభలతో ఒంగోలు నగరం ఎరుపెక్కింది. ఈ నెల 20వ తేదీన ప్రారంభమైన ఈ మహాసభలు 25 వరకు కొనసాగనున్నాయి. ఒంగోలు నగరంలో మహాసభలతో పండుగ వాతావరణం నెలకొంది. 23న 'రెడ్ షర్ట్ వాలంటీర్ల కవాతు', రాష్ట్ర నలుమూలల నుంచి విచ్చేసే వేలాది మందితో మహాసభలు, బహిరంగ సభ జరగనున్నాయి. 24, 25 తేదీలలో 1000 మందితో కూడిన 'ప్రతినిధుల సభ'ను నిర్వహించనున్నారు. శుక్రవారం నిర్వహించిన మహాసభల ఏర్పాట్లపై ఫొటో ఫీచర్.

–విశాలాంధ్ర, ఒంగోలు

సీపీఐ మహాసభలను జయప్రదం చేయండి

నేడు ఒంగోలులో జరుగు బహిరంగ సభకు తరలిరండి

పార్టీ శ్రేణులకు నాసరయ్య, కాశిం పిలుపు

విశాలాంధ్ర-మార్కాపురం : సీపీఐ రాష్ట్ర మహాసభల సందర్భంగా నేడు ఒంగోలు పట్టణంలో జరుగు భారీ బహిరంగ సభలో అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని సీపీఐ నాయకులు అందె నాసరయ్య, నియోజకవర్గ సీపీఐ కార్యదర్శి ఎస్కె కాశింలు పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. మహాసభల జయప్రదం కోరుతూ ఆ పార్టీ ఆధ్వర్యంలో శుక్రవారం పట్టణంలో పెద్ద ఎత్తున ప్రదర్శన జరిగింది. ఈ సందర్భంగా నాసరయ్య, కాశింలు మాట్లాడుతూ ఒంగోలు నగరంలో మొట్టమొదటి సారిగా సీపీఐ రాష్ట్ర 28వ మహాసభలు జరగనుండటం చారిత్రాత్మకమైన సంఘటన అని అన్నారు. నేడు జరుగు బహిరంగ సభకు సీపీఐ జాతీయ ప్రధాన కార్యదర్శి డి రాజా, జాతీయ కార్యదర్శి డాక్టర్ కె నారాయణ, సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కె రామకృష్ణలతో పాటు తమిళనాడు, తెలంగాణ, కర్ణాటక తదితర రాష్ట్రాల నుంచి డెలిగేట్స్ రానున్నారన్నారు. గతంలో ఎన్నడూ జరగని విధంగా ఒంగోలు నగరంలో బహిరంగ సభను నిర్వహించేందుకు పార్టీ యంత్రాంగం గత 30 రోజులుగా శ్రమిస్తుందన్నారు. బహిరంగ సభకు ముందు వెయ్యి మంది రెడ్ షర్ట్ వాలంటీర్స్‌తో పట్టణంలో కవాతు కార్యక్రమం జరుగుతుందని బహిరంగ సభకు 40 వేల మందికి పైగా ప్రజలు పాల్గొంటారని అన్నారు. ఈ మహాసభలు 25వ తేది వరకు జరగనున్నాయని, రాష్ట్రంలోని అన్ని ప్రాంతాల నుంచి 800 మంది ప్రతినిధులు హాజరు కానున్నారని వారన్నారు. గత మూడు సంవత్సరాల కాలంలో చేపట్టిన కార్యక్రమాలను సమీక్షించు కొని భవిష్యత్తు కర్తవ్యాలను ఈ మహాసభలో నిర్దేశించుకోవడం జరుగుతుందన్నారు. ఈ మహాసభల స్ఫూర్తితో పార్టీని గ్రామ గ్రామాన విస్తరించేందుకు పార్టీ నాయకత్వానికి మంచి అవకాశం ఉంటుందని అందె నాసరయ్య, ఎస్కె కాశింలు అన్నారు. కార్యక్రమంలో సీపీఐ పట్టణ కార్యదర్శి చిత్తారి పెద్దన్న, పార్టీ నాయకులు, దుప్పట్ల కాశయ్య తదితరులు పాల్గొన్నారు.

సీపీఐ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయండి

విశాలాంధ్ర-పుల్లలచెరువు : సీపీఐ రాష్ట్ర మహా సభలను జయప్రదం చేయాలని మండల కార్యదర్శి జి.వి.గురునాథం అన్నారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఒంగోలు నగరంలో జరుగు రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమానికి ప్రతి గ్రామం నుండి ప్రతి కుటుంబం నుండి అధిక సంఖ్యలో తరలి రావాలన్నారు. సీపీఐ ఆవిర్భవించిన నాటి నుండి నేటి వరకు అనేక ఉద్యమాలలో పాల్గొనడం జరిగిందన్నారు. తెలంగాణ సాయుధ పోరాటంలో అనేకమంది పేద ప్రజలకు భూములు ఇప్పించ దంలో కమ్యూనిస్టుల పాత్ర కీలక మన్నారు. దున్నే వాడిదే భూమి అనే నినాదంతో పేదలకు భూమి హక్కు కలిగించేలా ఉద్యమించిన పార్టీ కమ్యూనిస్టు పార్టీ అన్నారు. పూల సుబ్బయ్య వెలుగొండ ప్రాజెక్ట్ సాధనలో సీపీఐ ఎనలేని కృషి చేసిందన్నారు. పూల సుబ్బయ్య వెలుగొండ ప్రాజెక్ట్ సాధన కోసం పాదయాత్రలు,పోస్ట్ కార్డు ఉద్య మాలు, సంతకాల సేకరణ వంటి ఉద్యమాలు చేసిందన్నారుకార్మికుల పక్షాన అనేక ఉద్యమాలు చేయడం జరిగింద న్నారు. ఎర్రగొండపాలెం నియోజక వర్గం నుండి సుమారు వెయ్యి మందిని తరలిస్తున్నట్లు ఆయన తెలిపారు.

పోలీస్ నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు తప్పవు

విశాలాంధ్ర-సీఎస్‌పురం : ఈ నెల 27వ తేదీన వినాయక చవితి వినాయక పండుగ సందర్భంగా గణేష్ మండపాలు ఏర్పాటుకు పోలీసుల అను మతి తప్పనిసరి అని సీఎస్‌పురం ఎస్ఐ ఎం వెంకటేశ్వర్ల నాయక్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గణేష్ మండపాల ఏర్పాటు మొదలు నిమజ్జనం వరకు అన్ని నిబంధనలను పాటించడంతో పాటు, ముందస్తు అనుమతులు తప్పనిసరిగా తీసుకోవాలని ఆయన స్పష్టం చేశారు. శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా అందరూ సహకరించాలంటూ కోరారు. ఇందుకోసం పోలీస్ వెబ్‌సైట్ ద్వారా ఆన్ లైన్లో దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుందని తెలిపారు. వచ్చిన దరఖాస్తులపై పోలీసులు ప్రత్యేకంగా సమీక్ష నిర్వహించి అనుమతులు మంజూరు చేస్తారన్నారు. ప్రభుత్వం విడుదల చేసిన యాప్ ద్వారా పూర్తి అనుమతులు పొందాలని తెలిపారు. అనుమతి పొందిన ప్రదేశాలలో మాత్రమే మండపాలు ఏర్పాటు చేయాలి. రాత్రి 10 గంటల నుండి ఉదయం 6 గంటల వరకు లౌడ్ స్పీకర్ల వాడకంపై నిషేధం ఉంటుంది. ప్రజల రాకపోకలకు ఇబ్బంది లేకుండా చూడాలి వినాయకుని మండపాల సమీప ప్రాంతంలో ఎవరైనా మద్యం సేవిస్తే చర్యలు తీసుకుంటామని ఎస్సై ఎం వెంకటేశ్వర్ల నాయక్ హెచ్చరించారు.

పంచాయతీ అభివృద్ధి శిక్షణ

విశాలాంధ్ర-నాగులుప్పలపాడు : స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయ సమావేశ మంది రంలో శుక్రవారం పంచాయతీ అభివృద్ధి సూచికపై శిక్షణ కార్య క్రమం నిర్వహించారు. ఎంపీపీ నలపు అంజమ్మ కృష్ణారెడ్డి కార్య క్రమాన్ని ప్రారంభించగా, ఎంపీడీవో తేళ్ల రవికుమార్ పలు అంశాలపై సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో రవికుమార్ మాట్లాడుతూ గ్రామాలోని ప్రజాప్రతినిధులు ప్రభుత్వ శాఖల పనితీరుపై పూర్తి అవగాహన కలిగి ఉండాలన్నారు. ప్రభుత్వం సూచన లను అనుసరిస్తూ ఎప్పటికప్పుడు గ్రామాల్లో ఆచరణలో ఉంచాలన్నారు. తద్వారా ప్రభుత్వ లబ్ధి గ్రామాలకు చేరువవుతుందన్నారు.

ప్రభుత్వ శాఖల పనితీరుపై అవగాహన

విశాలాంధ్ర-ముండ్లమూరు : ప్రజా ప్రతినిధులకు ప్రభుత్వ శాఖల పనితీరుపై అవగాహన కలిగి ఉండాలని ఎంపీడీవో వి శ్రీదేవి అన్నారు. స్థానిక మండల పరిషత్ సమా వేశపు హాలులో శుక్రవారం ప్రజా ప్రతినిధులకు పంచాయతీల పురోభివృద్ధిపై శిక్షణ కార్యక్రమంనిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పంచాయతీలలో అభివృద్ధి, పనితీరు ఆర్థిక పరిస్థితులపై అంచనాలు గురించి వివరించారు. డిప్యూటీ ఎంపీడీవో ఆర్ జనార్ధన్, వ్యవసాయ అధికారి ఏ తిరుమలరావు, సిహెచ్‌ఓ పినారాయణరావు పాల్గొన్నారు.

ఎరువులు కొరత సృష్టించి

అధిక ధరలు అమ్మితే డీలర్ల పై కఠిన చర్యలు

విశాలాంధ్ర-కురిచేడు : ఎరువులు కృత్రిమ కొరత సృష్టించి అధిక ధరలకు అమ్మినట్లయితే డీలర్ల పై కఠిన చర్యలు తీసుకుంటామని సహాయ వ్యవసాయ సంచాలకులు కె బాలాజీ నాయక్ పేర్కొన్నారు. శుక్రవారం కురిచేడులో గల ఎరువులు, పురుగుమందుల షాపులను ఆకస్మిక తనిఖీలు నిర్వహించడం జరిగింది. ముందుగా షాపులలో భౌతిక నిల్వలకు స్టాకు రిజిస్టర్లలో నిల్వలు డిడిటి మిషన్‌లో నిల్వలను పరిశీలించడం జరిగింది. యూరియా రైతులకు అవసరం మేరకే ఇవ్వాలని తెలిపారు. కృత్రిమ కొరత సృష్టించినట్లయితే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని తెలియజేశారు. రైతులు ప్రస్తుతం యూరియాకు కొనుగోలు చేయవలెనని తెలిపారు. రైతులు యూరియా దొరకట్లేదని అపోహతో పంటకాలానికి సరిపడా ఎరువులు ఒకేసారి ముందుగా కొనుక్కుని ఇంట్లో పెట్టుకోవడం తగదని తెలియజేశారు. యూరియా ఎప్పటికప్పుడు రైతు సేవా కేంద్రాలలో మరియు డీలర్ల వద్ద అందుబాటులో ఉంటుందని తెలియజేశారు. రైతులు నానో యూరియా నానో డిఏపి వాడడం వలన పర్యావరణం, నేల కాలుష్యం తగ్గించుకోవడంతో పాటు రవాణా ఖర్చు కూడా తగ్గి సమర్థవంతంగా మొక్కలకు పోషకాలు అందుతాయని తెలిపారు.

సమస్యల పరిష్కారానికి కృషి చేయాలి

విశాలాంధ్ర-వెలిగండ్ల: సమస్యలు పరిష్కారానికి అధికారులు కృషి చేయాలని ఎంపీపీ రామన మహాలక్ష్మి అధికారులకు సూచించారు. శుక్రవారం మండలంలోని వెలిగండ్ల మండల ప్రజా పరిషత్ కార్యాలయం నందు సర్వసభ్య సమావేశం ఎంపీడీవో షేక్ మహబూబ్ బాషా అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అధికారుల సమస్యల పరిష్కారానికి అధికారులు కృషి చేయాలని గ్రామాలలో సమస్యలు ఉన్నట్లయితే సచివాలయ సిబ్బంది ఆ సమస్యలను వెంటనే పరిష్కరించాలని సూచించారు. ప్రణాళికలు తయారుచేసి గ్రామస్థాయిలో ఉన్న ఎటువంటి సమస్యను పరిష్కరించుకోవాలని తెలిపారు. సమస్యలను పరిష్కరించేందుకు అధికారులు చొరవ చూపాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు సర్పంచులు సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

సమిష్టి కృషితోనే పంచాయితీల అభివృద్ధి

విశాలాంధ్ర-తాళ్లూరు: ప్రజా ప్రతినిధులు, అధికారుల సమిష్టి కృషితోనే పంచాయితీల అభివృద్ధి సాధ్యమని ఎంపీపీ తాటికొండ శ్రీనివాస రావు అన్నారు. స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయం సమావేశపు మంది రంలో శుక్రవారం పంచాయితీ అభివృద్ధి సూచికపై సర్పంచిలు, ఎంపీటీ సీలు, అధికారులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఎంపీడీఓ సానికొమ్ము సత్యం ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఎంపీపీ తాటికొండ శ్రీనివాస రావు అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఎంపీపీ మాట్లాడుతూ ప్రభుత్వం చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలతో గ్రామాలలో కనిపించాలని చెప్పారు. ప్రతి ఒక్కరికి ప్రభుత్వం చేస్తున్న మంచిని తెలియజేయాల్సిన బాధ్యత అధికారులపై ఉందని అన్నారు. జెడ్పీటీసీ మారం వెంకట రెడ్డి మాట్లాడుతూ పంచాయితీలలో ఇంజనీరింగ్ అసిస్టెంట్స్ ప్రజా ప్రతినిధులతో సమన్వయం గా ఉంచి అభివృద్ధి కార్యక్రమాలను ముందుకు తీసుకువెళ్లాలని కోరారు. పలు గ్రామాల సర్పంచిలు 15వ ఆర్థిక సంఘం నిధులతో పాటు, స్థానికంగా

గ్రామాలలో స్వచ్ఛతపై ప్రత్యేక దృష్టి సారించాలి

విశాలాంధ్ర-తాళ్లూరు: గ్రామాలలో స్వచ్ఛతపై ప్రత్యేక దృష్టి సారించాలని ఎంపీడీఓ సానికొమ్ము సత్యం కోరారు. స్థానిక ఆయన ఛాంబర్‌లో శుక్రవారం గ్రామ కార్యదర్శులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. పంచాయిలలో తాగు నీటి సమస్యల పై ప్రత్యేక దృష్టి సారించాలని కోరారు. స్వచ్ఛ ఆంధ్ర-స్వర్ణాంధ్ర విజయవంతానికి ప్రతి ఒక్కరూ చిత్త శుద్ధితో కృషి చెయ్యాలని చెప్పారు.

చిరంజీవి జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర-పామూరు : పద్మ విభూషణ్ మెగాస్టార్ చిరంజీవి 70వ జన్మదిన వేడుకలను ఎంపీటీసీల సంఘం ప్రకాశం జిల్లా అధ్యక్షులు ఆగుపాటి వెంకటేష్ ఆధ్వర్యంలో కర్ణాటక రాష్ట్రం బెంగళూరు బి నారాయణపురంలోని జి.యం.ఆర్. నందు శుక్రవారం ఘనముగా నిర్వహించారు. ముఖ్యఅతిథిగా కర్ణాటక (రాయల్ పీపుల్స్ ఫ్రంట్) అధ్యక్షులు మంజునాథ్ రాయల్ పాల్గొని కేక్‌కట్ చేసి చిరంజీవికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో ప్రకాశం జిల్లా హ్యూమన్ రైట్స్ అధ్యక్షులు గాది మహేంద్ర, పాలపర్తి రాంబాబు ఆకుపాటి మిత్రులు పాల్గొన్నారు.

కాలువలలో పూడికతీత పనులు ప్రారంభం

విశాలాంధ్ర-పీసీపల్లి : మండలంలోని పెద అలవలపాడు గ్రామంలో శానిటేషన్ లో భాగంగా డ్రైనేజీ కాలువలలో పూడికతీత పనులు ప్రారంభించారు. డ్రైనేజ్ కాలువల వెంబడి చిల్ల చెట్లను తొలగించి కాలువలను శుభ్రం చేయించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ శానం మల్లికార్జున ఎంపీటీసీలు బందారు రామకృష్ణ చెరుకూరి ప్రసన్న చెరుకూరి సతీష్ కుమార్ మండల టిడిపి నాయకులు పువ్వాడి నాగరాజు పంచాయతీ కార్యదర్శి ఎస్ రాంప్రసాద్ సచివాలయ సిబ్బంది గ్రీన్ అంబాసిడర్లు తదితరులు పాల్గొన్నారు.

పేదల ఆరోగ్యానికి భరోసా సీఎం సహాయ నిధి

విశాలాంధ్ర-యద్దనపూడి : ముఖ్యమంత్రి సహాయనిధి పేదప్రజల ఆరోగ్యానికి భరోసా ఇస్తున్నదని తెలుగుదేశం పార్టీ నాయకులు ఈదల అనిల్ కుమార్ అన్నారు. మండలంలోని పునూరు గ్రామానికి చెందిన బొబ్బేపల్లి అంజమ్మకు రూ.70 వేల విలువ గల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును ఏలూరు క్యాంప్ కార్యాలయంలో అందజేశారు.ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు సిఫారసు మేరకు ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి అత్యవసర చికిత్స కొరకు లెటర్ ఆఫ్ క్రెడిట్ ఎల్ఓసి ద్వారా పూనూరు గ్రామానికి చెందిన బొబ్బేపల్లి అంజమ్మకు రూ.70 వేల చెక్కును ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు ఆదేశాల మేరకు క్యాంపు కార్యాలయంలో చెక్కును అందజేశారు. పార్టీ నేతలు, ఏలూరి క్యాంప్ కార్యాలయం ప్రతినిధులు వెంకట్, అఖిల్ క్యాంప్ ఆఫీస్ సిబ్బంది పాల్గొన్నారు.

31వ తేదీ లోపు దరఖాస్తు చేసుకోవాలి

విశాలాంధ్ర-చెరుకుపల్లి : నిరుద్యోగులైన యువతీ యువకులకు ఇంటి వద్దనే ఉద్యోగం నిర్వహించేందుకు తమ పేర్లు ఈ నెల 31వ తేదీ లోపు నమోదు చేయించుకోవాలని మండల అభివృద్ధి అధికారి షేక్ మహబూబ్ సుభాని అన్నారు. గురువారం ఆయన మాట్లాడుతూ 10వ తరగతి, ఇంటర్, డిప్లమో నుండి పీజీ వరకు ఏ విద్యార్హత కలిగి ఉన్నా సరే 18 నుండి 35 సంవత్సరాల లోపు ఉన్న అభ్యర్థులు వెంటనే మీ గ్రామ వార్డు సచివాలయంలో విద్యార్హత సర్టిఫికెట్లు, ఆధార్‌తో లింక్ అయినా ఫోన్ నెంబర్తో సంప్రదించి ప్రభుత్వానికి దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఈ అవకాశం రాష్ట్ర నివాసి తెలుగు మాత్రమే అన్నారు. ఎంపిక చేయబడిన అభ్యర్థులకు రాష్ట్రనైపుణ్యాభివృద్ధి, ఉపాధి సంస్థ అవకాశాలు కల్పిస్తుందన్నారు.

అర్హులైన దివ్యాంగుడికి పెన్షన్ పునరుద్ధరించాలి

విశాలాంధ్ర - రేపల్లె : అర్హత కలిగిన ప్రతి దివ్యాంగుడికి పెన్షన్ పునరుద్ధరించాలని కోరుతూ అరుణశ్రీ వికలాంగుల సంక్షేమ సేవా సంఘం ప్రతినిధులు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి,రాష్ట్రరెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్య ప్రసాద్ వినతి పత్రాలు పంపించినట్లు అరుణ శ్రీ వికలాంగుల సంక్షేమ సేవ ప్రతినిధులు తెలిపారు.ప్రభుత్వం చేస్తున్న పెన్షన్ పైనే ఆధారపడి జీవిస్తున్న వారి ఇబ్బందులను అర్థం చేసుకోవాలని సేవా సంఘం అధ్యక్షులు జానం మురళీకృష్ణ,సంఘ సభ్యులు శుక్రవారం జరిగిన సమావేశంలో ఈ మేరకు తీర్మానం చేసి ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

పంచాయతీల అభివృద్ధి ప్రణాళిక తయారు చేయాలి

విశాలాంధ్ర - పర్చూరు : మండలంలోని వివిధ శాఖల అధికారులు అందరూ సమన్వయంతో పని చేసి గ్రామ పంచాయతీల అభివృద్ధి ప్రణాళికలు తయారు చేయాలని ఎంపీడీవో వి.ప్రద్యుమ్న కుమార్ తెలిపారు. శుక్రవారం స్థానిక వెలుగు కార్యాలయం సమావేశం హాలులో గ్రామ పంచాయతీల అభివృద్ధి సూచిక 2.0 వెర్షన్‌పై గ్రామ సర్పంచులకు, ఎంపీటీసీలకు కార్యదర్శులకు, మండల అధికారులకు శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ గ్రామపంచాయతీలలో ప్రజాసమస్యలను గుర్తించడంతోపాటు, సమస్యల పరిష్కారానికి చర్యలు చేపట్టాలని తెలిపారు.ప్రభుత్వ సర్వేలు సకాలంలో పూర్తి చేయించాలని ఆదేశించారు. అభివృద్ధి పనులకు సంబంధించి తయారుచేసిన నివేదికలను ఎప్పటికప్పుడు ఆన్‌లైన్‌లో పొందు పరచాలని చెప్పారు.గ్రామపంచాయతీ అభివృద్ధి సూచిక 2.0 వర్షన్‌పై డిప్యూటీ ఎంపీడీఓ కొసనా సత్య నారాయణ శిక్షణ ఇచ్చారు.వివిధ శాఖల సిబ్బంది డేటా సేకరించేటప్పుడు తప్పులు దొర్ల కుండా జాగ్రత్తలు తీసుకోవాలని చెప్పారు.అదే ప్రామాణికంగా తీసుకుంటారని చెప్పారు. గ్రామ పంచాయతీ నుంచి సేకరించిన డేటా ఆధారంగా అభివృద్ధి ప్రణాళికలు తయారు చేయడం జరుగుతుందని పేర్కొన్నారు. కార్యక్ర మంలో మండల స్థాయి అధికారులు పిఆర్ఏఈ శ్రీనివాసరావు, హౌసింగ్ ఏఈ రమేష్, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

వ్యాధిగ్రస్తులపై మానవత్వం చూపాలి : బీవీ సాగర్

విశాలాంధ్ర-కొరిశపాడు : హెచ్ఐవి, ఎయిడ్స్ వ్యాధి నిర్మూలించుట ప్రతి ఒక్కరు కృషి చేయాలని వ్యాధి అనేది అంటువ్యాధి కాదని అంటించుకునే వ్యాధినీ హెచ్ఐవి,ఎయిడ్స్ బాధితుల పట్ల వివక్షతచూపించకూడదని హెల్ప్ స్వచ్ఛంద సంస్థ టిఐ ప్రాజెక్ట్ డైరెక్టర్ బివి సాగర్ పేర్కొన్నారు.శుక్రవారం హెల్ప్ స్వచ్ఛంద సంస్థ,ఆంధ్రప్రదేశ్ ఎయిడ్స్ నియంత్రణ సంస్థ బాపట్ల జిల్లా హెచ్ఐవి ఎయిడ్స్ నియంత్రణ సమీకృత వ్యూహం దిషా బాపట్ల జిల్లా వైద్యాధికశాఖ వారి ఆధ్వర్యంలో మేదరమెట్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఐఇసి అవగాహన కార్యక్రమం, సైకిల్ ర్యాలీ నిర్వహించారు. రాబోయే రోజుల్లో రాష్ట్రంలో దేశంలో జిల్లా స్థాయిలో హెచ్ఐవి,ఎయిడ్స్ బాధితులు లేని సమాజాన్ని నిర్మించడం హెచ్ఐవి,ఎయిడ్స్ మరణాలకు తగ్గించటం హెచ్ఐవి, ఎయిడ్స్ బాధితులకు అందుతున్న వైద్యసేవలు గురించి క్షేత్రస్థాయిలో అవగాహన కలిగించటం సుఖ వ్యాధులకు గురై సరైన వైద్యసేవలు అందక ఎక్కడ వైద్య సేవలు తెలియనీ వారికి తెలియజేశారు.కార్యక్రమంలో బి.రాణి, ఎస్.రాజశేఖర్‌రెడ్డి, ఎం.భ్రమరాంబ,కె.సుదీర్,హెల్ప్‌టిఐ అవుట్‌రిచ్‌వర్కర్స్ అద్దంకి, మార్టూరు, నాగులప్పలపాడు, ఏఎన్ఎం జే.రాధమ్మ, పాల్గొన్నారు.

26న మండల సర్వసభ్య సమావేశం

విశాలాంధ్ర-సంతమాగులూరు : మండల ప్రజా పరిషత్ సాధారణ సమావేశాన్ని నిర్వహించనున్నట్లు ఎంపీడీవో జ్యోతిర్మయి శుక్రవారం ప్రకటనలో తెలిపారు.ఈనెల 26న ఉదయం 11గంటలకు ఎంపీపీ ఎనుబర్ల యల్లమంద అధ్యక్షతన జరుగుతుందని పేర్కొన్నారు. ఆయా శాఖల అధికారులు తప్పని సరిగా అభివృద్ధి కార్యక్రమాలపై సమగ్ర నివేదికతో రావాలని ఆదేశించారు. అదేవిధంగా ఎంపీటీసీలు, సర్పంచులు, ఇతర ప్రజాప్రతినిధులు హాజరుకావాలని కోరారు.

విలేకరు కడియం మురళి మృతికి నివాళులు

విశాలాంధ్ర - చీరాల : ఓ పత్రిక విలేకరు కడియం మురళి శుక్రవారం తెల్లవారుజామున అనారోగ్యంతో చికిత్స పొందుతూ తుది శ్వాస విడిచారు. ఆయన మృత దేహాన్ని శుక్రవారం చీరాల హరి ప్రసాద్ నగర్‌లోని ఆయన నివాసానికి పార్థివ దేహాన్ని తరలించారు. ఈ సంద ర్భంగా ఏపీయూడబ్ల్యూజే రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు మల్ల చంద్రశేఖర్, బాపట్ల జిల్లా ఉపాధ్యక్షుడు వాసుబాబులు స్థానిక జర్నలిస్ట్ కలసి ఆయన పార్థివ దేహానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు.ఉమ్మడి ప్రకాశంజిల్లా ఏపీయూడ బ్ల్యూజే జిల్లా అధ్యక్షులుగా మురళి అనలేని సేవలు అందించారని చంద్రశేఖర్ అన్నారు. ప్రజా సమస్యలను ప్రభుత్వానికి తెలిసేలా కథనాలు రాయడం ఆయనకే చెల్లుతుందన్నారు. జర్నలిస్టుల సమస్యలపై ఆయన చేసిన పోరాటం అమోఘమనివారన్నారు. కార్యక్రమంలో జర్నలిస్టు మిత్రులు కృష్ణారెడ్డి, గురునాథ్, నక్కల రమేష్, ప్రదీప్, బద్రి, దిలీప్, గోపి, ప్రముఖ రాజకీయ నాయకులు, అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

పట్టణ,గ్రామాల్లో వీధి కుక్కలు హల్చల్

- ప్రాణాలు పోయేదాకా పట్టించుకోరా - అధికారుల తీరుపై విమర్శలు

విశాలాంధ్ర-చీరాల టౌన్ : వీధి కుక్కల సమస్యను అధికారులు పట్టించుకోవటం లేదని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వివరా ల్లోకి వెళితే పట్టణ, గ్రామాలలో ముఖ్యంగా వీధుల్లో తిరిగే వీధి కుక్కల ఎక్కు వగా ఉండటం చూస్తూనే ఉంటాం.చీరాలలో దారిన పోయే వారిపై తీవ్రంగా గాయపరుస్తున్న వీధి కుక్కలు పట్టించుకొని మున్సిపల్,పంచాయతీ అధికా రులు, చీరాల మున్సిపల్, పంచాయతీలలో అన్ని విధులలో కుక్కలు బైక్స్ వెళ్లే వారిపై దూగుతుంటాయి దానివల్ల యాక్సిడెంట్లుకు కారణాలు అవుతున్నాయి. ముఖ్య ంగా దండుబాటలో మరి ఎక్కువగా కుక్కలు దూకుడు చూపుతున్నాయి ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.దారిని పోయే వాహనదారులపై దూకుటం దానివలన బైకులు స్కిడ్ ఆక్సిడెంట్లు ఎక్కువగా జరగటం జరుగు తుంది.ఈ విషయాన్ని మున్సిపల్ అధికారులు పట్టించుకోవాలని ప్రజలు ఇబ్బందులను తెలుసుకోవాలని కోరారు. ఎన్నిసార్లు అధికారులకు ఈ సమస్య తెలియజేసిన పట్టించుకోవట్లేదని ప్రజలు మండిపడుతున్నారు.అధికారులు ఇప్పటికీ స్పందించకపోతే కలెక్టర్ దృష్టికి తీసుకెళ్తామని ప్రజలు భావిస్తున్నారు. అధికారులు స్పందించి ఎవరు ప్రాణ ప్రాయానికి నష్టం కలగకుండా చూడా లని, వీధి కుక్కల్ని మున్సిపల్, పంచాయతీ అధికారులు బంధించి తీసుకు వెళ్లాలని వేడుకుంటున్నారు.

ఘనంగా సినీనటుడు చిరంజీవి జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర - సంతమాగులూరు : ఏల్చూరు వడియరాజుల కాలనీలో జనసేన శ్రీను ఆధ్వర్యంలో సినీనటుడు, పద్మవిభూషణ్ చిరంజీవి జన్మదినాన్ని శుక్రవారం ఘనంగా నిర్వహించారు.అతిథులుగా మండల టీడీపీ నేతలు దుద్దేల చిన్న గాలెయ్య,నక్కా వెంకటేశ్వర్లు, డక్కా హనుమంతరావు, జనసేన నేత గాజువాక శంకర్, బీజేపీ మండల కన్వీనర్ దేవరపల్లి నరసింహారెడ్డి హాజరయ్యారు. తొలుత నూతనంగా ఏర్పాటు చేసిన జనసేన పార్టీ జెండాను ఆవిష్కరించారు.కేక్ కట్ చేసి అందరికీ పంచిపెట్టారు. ఈసందర్భంగా చిరంజీవి చేపట్టిన రక్తదానం, నేత్రదానం వంటి సేవా కార్యక్రమాలతో కోట్లాది మంది అభిమానులను చూరగొన్నారని కొనియాడారు.సినీ ప్రస్థానంలో అంచెలంచెలుగా ఎదిగి ఒదిగిన శిఖరం అని ప్రశంసించారు.పార్టీ శ్రేణులు ఆయన స్ఫూర్తితో ముందుకు వెళ్లాలని పిలుపునిచ్చారు.ఈకార్యక్రమంలో గుండుమల్లి అనిల్ కుమార్,వల్లెం వెంకటరావు, అభిమానులు పాల్గొన్నారు.

అంతర్రాష్ట్ర దొంగ అరెస్ట్

రూ.13 లక్షల విలువైన సొత్తు స్వాధీనం

పోలీసు సిబ్బందిని అభినందించిన ఎస్పీ తుషార్‌డూడి

విశాలాంధ్ర-బల్లికురవ : మండలంలోని రామాంజనేయపురం గ్రామంలో ఈ నెల 5వ తేదీన జరిగిన దొంగతనం కేసును ప్రతిష్టాత్మకంగా తీసుకున్న పోలీసులు రెండు బృందా లుగా ఏర్పడి శుక్రవారం ఉదయం 10:30కు కొప్పెరపాడు సమీపాన ముద్దాయిని అరెస్టు చేసినట్లు బల్లికురవ ఎస్సై వై. నాగరాజు తెలిపారు. ముద్దాయి కత్తి రవి కుమార్ సంజీవయ్య కాలనీ నరసరావుపేట పల్నాడు జిల్లాగా పేర్కొన్నారు. ముద్దాయి పలు జిల్లా లలో దొంగతనాలు చేసి నట్లు వివరించారు. నాదెండ్ల పోలీస్ స్టేషన్ పరిధి లో 30 గ్రాములు బంగారం దాచే పల్లి పీఎస్ పరిధిలో ఒక మోటార్ సైకిల్ తూర్పు గోదా వరి జిల్లా రాజానగరం పీఎస్ పరిధిలో ఒక మోటార్ సైకిల్ కర్నూలు జిల్లా 40 గ్రాముల బంగారం 200 గ్రాముల వెండి వస్తువులను వీటిని బల్లికురవ ఎస్సై నాగరాజు రికవరీ చేసుకు న్నారు. జిల్లాలో దొంగతనాలు కేసులను ప్రతిభకనపరిచిన సంతమాగులూరు సిఐ కే వెంకట్రావు బల్లికురవ ఎస్సై వై నాగరాజును సంతమాగులూరు ఎస్సై ఎం పట్టాభిరామయ్యను జిల్లా ఎస్పీ డి.ఎస్.పి అభినందించి రివార్డులు ప్రకటించారు.

పంచాయతీ ఇండెక్స్ 2.0 వెర్షన్‌పై శిక్షణ

విశాలాంధ్ర-చిన్నగంజాం : చిన్నగంజాంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో శుక్రవారం పంచాయతీ ఇండెక్స్ 2.0 వెర్షన్ పై శిక్షణ కార్యక్రమం జరిగింది.ఈ శిక్షణ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా చిన్నగంజాం తాసిల్దార్ జీవిగుంట ప్రభాకరరావు పాల్గొని మాట్లాడుతూ పంచాయతీ ఇండెక్స్ 2.0 వర్షన్ ద్వారా పంచాయతీరాజ్ వ్యవస్థ పనితీరును మెరుగుపర్చవచ్చని సుస్థిర అభివృద్ధి లక్ష్యాలతో అనుసంధానించబడిన ఈ 2.0 వర్షన్ ద్వారా బలమైన ఆధారిక వేదికను నిర్మించబడినదని దేశ సమగ్ర అభివృద్ధి కోసం దిగువ నుండిపైకి భాగస్వామ్య విధానం ఆధారంగా సబ్కా ప్రయాస్ ద్వారా విక్షిత్ భారత్ లక్ష్యాలను చేరుకోవడానికి పంచాయతీ కోడ్ 2.0 వర్షన్ ఉపయోగపడు తుందని కనుక మండల కార్యాలయాలలోని సిబ్బంది అందరూ 2.0 వెర్షన్ పోర్టల్‌పై అవగాహన పెంచుకోవాలని ఈ శిక్షణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారన్నారు. కార్యక్రమంలో సర్పంచులు, ఎంపీటీసీలు, ఎంపీడీవో, పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించడానికి చర్యలు

విశాలాంధ్ర-బాపట్ల : జిల్లాలో ఎస్సీ, ఎస్టీ, ప్రతిభవంతుల సమస్యలు పరిష్కరించడా నికి చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళి అన్నారు. శుక్రవారం స్థానిక కలెక్టరేట్‌లో ఎస్సీ, ఎస్టీ, విభిన్న ప్రతిభావంతుల కోసం జిల్లా కలెక్టర్ ప్రత్యేక గ్రీవెన్స్ ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వెరిఫికేషన్‌లో తొలగించిన వికలాం గుల పింఛన్‌దారులకు మరో అవకాశం కల్పిస్తామన్నారు.విన్న ప్రతిభా వంతులు పెన్షన్ల కొరకు మండల ఎంపీడీఓలు,మున్సిపల్ కమిషనర్ల దగ్గర అప్పీల్ చేసుకోవచ్చన్నారు.విభిన్న ప్రతిభావంతులకు తిరిగి వెరిఫికేషన్ ద్వారా పింఛన్లు మంజూరు అయ్యే అవకాశం ఉంటుందని ఆయన చెప్పారు.ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి గంగాధర్ గౌడ్,బాపట్ల రెవెన్యూ డివిజనల్ అధికారి గ్లోరియా,జిల్లా పంచాయతీ అధికారి ప్రభాకర్,జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి విజయమ్మ,గృహ నిర్మాణ శాఖ ప్రాజెక్ట్ డైరెక్టర్ వెంకటేశ్వరరావు, మున్సిపల్ కమిషనర్ రఘునాథ్ రెడ్డి పాల్గొన్నారు.

సఖి వన్ స్టాప్ సెంటర్ సేవలు సద్వినియోగం చేసుకోవాలి

– జిల్లా ఎస్పీ తుషార్ డూడి

విశాలాంధ్ర – బాపట్ల : బాధిత మహిళలు సఖి వన్ స్టాప్ సెంటర్ ద్వారా అందించే సేవలు సద్వినియోగం చేసుకుని న్యాయపరమైన, చట్టపరమైన సేవలు, కౌన్సిలింగ్, వైద్యం వంటి సేవలను పొంద వచ్చునని జిల్లా ఎస్పీ తుషార్ డూడి బాపట్ల జిల్లా ప్రజలకు తెలియపరిచారు.శుక్రవారం పట్టణంలోని ఉప్పరపాలెం గేటు సమీపంలో ఉన్న సఖి వన్ స్టాప్ సెంటర్‌ను జిల్లా ఎస్పీ పరిశీలించారు.అక్కడ సిబ్బందితో మాట్లాడి వారు నిర్వహిస్తున్న విధుల గురించి, బాధిత మహిళలకు అందిస్తున్న సదుపాయాలు గురించి ఆరా తీశారు.మహిళలకు మెరుగైన సేవలు అందించేందుకు,సఖి వన్ స్టాప్ సెంటర్ ద్వారా మహిళలకు అందించే సేవల గురించి ప్రజలకు అవగాహన కలిగించేందుకు తీసుకోవలసిన చర్యల గురించి అధికారులకు పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ సాధారణ పరిశీలనలో భాగంగా బాపట్ల పట్టణంలోని సఖి వన్ స్టాప్ సెంటర్‌ను సందర్శించడం జరిగిందన్నారు.సిబ్బందితో మాట్లాడి వారి వారి సమస్యల గురించి,మహిళలకు కల్పిస్తున్న సదుపాయాల గురించి తెలుసుకోవడం జరిగిందన్నారు.సఖి వన్ స్టాప్ సెంటర్ ద్వారా బాధిత బాలికలు మహిళలకు వైద్య సేవలు,పోలీస్ సేవలు, కౌన్సిలింగ్, న్యాయ సేవలు,తాత్కాలిక సేవలు అందుబాటులో ఉన్నాయన్నారు. బాలికలకు, మహిళలకు ఏదైనా సమస్య ఉంటే తక్షణ సహాయంగా ఈ సఖీ వన్ స్టాప్ సెంటర్ ఉపయోగించుకోవచ్చని తెలిపారు. వీరిలో వైద్య రంగానికి, న్యాయరంగానికి, పోలీస్ శాఖకు సంబంధించిన సిబ్బంది,ఇతర సిబ్బంది కలిసి సమన్వయంతో పని చేస్తున్నారన్నారు.పబ్లిక్ ప్రదేశాల్లో కానీ ప్రైవేటు ప్రదేశాల్లో కానీ హింసకు గురైన మహిళలకు బాలికలకు బాసటగా ఈ సఖీ వన్ స్టాప్ సెంటర్ నిలుస్తుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎస్బిఐ నారాయణ, మహిళ పిఎస్ సిఐ శ్రీనివాసరావు,బాపట్ల పట్టణ సీఐ రాంబాబు, సఖి వన్ స్టాప్ సెంటర్ సిబ్బంది పాల్గొన్నారు.

స్వామిత్వ సర్వేలో వేగం పెంచండి

విశాలాంధ్ర–బాపట్ల : గ్రామాల్లో డ్రోన్ సర్వే పనులను వేగవంతం చేయాలని, పూర్తయిన గ్రామాల్లో హక్కు పత్రాలను త్వరితగతిన పంపిణీ చేయాలని జె.వెంకట మురళి అధికారులను ఆదేశించారు. జిల్లాలో స్వామిత్వ సర్వేపై కలెక్టర్ జె.వెంకట మురళి శుక్రవారం అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సర్వేలో తలెత్తే వివాదాలు, అభ్యంతరాలను పారదర్శకంగా పరిష్కరించాలని అధికారులకు సూచించారు. ఈ సర్వే ద్వారా ప్రజలకు తమ ఆస్తులపై స్పష్టమైన హక్కులు లభిసాయని, తద్వారా వారు బ్యాంకుల నుండి సులభంగా రుణాలు పొంద వచ్చని కలెక్టర్ వివరించారు. పంచా యతీలకు సొంత ఆదాయాన్ని పెంచు తుందని ఆయన తెలిపారు.ఈ సమావేశంలో సర్వే ల్యాండ్స్ రికార్డ్స్ ఏడీ కనక ప్రసాద్,బాపట్ల ఆర్డీవో గ్లోరియ,చీరాల ఆర్డీవో చంద్రశేఖర్,రేపల్లె ఆర్డీవో రామలక్ష్మి,డీపీవో ప్రభాకర్ పాల్గొన్నారు.

వినాయక ఉత్సవాలకు సింగిల్ విండో విధానం ద్వారా అనుమతులు

– రేపల్లె డీఎస్పీ ఆవుల శ్రీనివాసరావు

విశాలాంధ్ర – రేపల్లె : రేపల్లెలో వినాయక ఉత్సవాల సందర్భంలో మండపాలు, పందిళ్లు ఏర్పాటు చేసి విగ్రహాలు ప్రతిష్ఠించుకోవడానికి అనుమతులు పొందడం మరింత సులభతరం కానుందని ఇందుకోసం రాష్ట్ర పోలీస్ శాఖ సింగిల్ విండో విధానంను ప్రవేశపెట్టిందని రేపల్లె డిఎస్పి శ్రీనివాసరావు తెలిపారు. ఈ మేరకు ప్రజలకు సులభతరమైన సేవలు అందించేందుకు https://ganeshutsav.net అనే ప్రత్యేక వెబ్‌సైట్‌ను పోలీస్ శాఖ ప్రారంభించిందన్నారు. మండపాల నిర్వాహకులు తప్పనిసరిగా ఈ వెబ్‌సైట్ ద్వారానే ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకొని అనుమతులు పొందాలని, రేపల్లె సబ్ డివిజనల్ డీఎస్పీ ఆవుల శ్రీనివాసరావు సూచించారు.డిఎస్పి మాట్లాడుతూ అనుమతుల కోసం ఎటువంటి రుసుము చెల్లించాల్సిన అవసరం లేదని,అలాగే దరఖాస్తుదారులు పోలీస్‌స్టేషన్లు లేదా కార్యాలయాలకు వెళ్లాల్సిన అవసరం లేదని ఆయన స్పష్టం చేశారు.దరఖాస్తు చేసిన తరువాత సంబంధిత పోలీస్ అధికారి పందిరి మండప స్థలాన్ని స్వయంగా తనిఖీ చేసి,అన్ని నిబంధనలు అనుగుణంగా ఉంటే క్యూఆర్ కోడ్‌తో కూడిన నిరభ్యంతర పత్రం (ఎన్ ఓ సి) జారీ చేస్తారన్నారు. ఈ నిరభ్యంతర పత్రాన్ని ప్రింట్ తీసి మండపంలో ఉంచాలని,పోలీసు అధికారులు తనిఖీ సమయంలో క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేసి ధృవీకరించనున్నారని తెలిపారు. సమావేశంలో పట్టణ సీఐ ఏ.మల్లికార్జునరావు పాల్గొన్నారు.

లాయర్స్ అసోసియేషన్ రాష్ట్ర సదస్సులను విజయవంతం చేయాలి

విశాలాంధ్ర – రేపల్లె : ఈనెల 30, 31వ తేదీల్లో గుంటూరులోని వెంకటేశ్వర విజ్ఞాన మందిరంలో జరగనున్నటువంటి ఇండియన్ లాయర్స్‌అసోసియేషన్ రాష్ట్ర సదస్సులను న్యాయవాదులు, ప్రజా సంఘాల నాయకులు పాల్గొని విజయవంతం చేయాలని సీనియర్ న్యాయవాది మాజీ ప్రభుత్వ సహాయ న్యాయవాది దారం సాంబశివరావు,రేపల్లె పట్టణ మున్సిపల్ స్టాండింగ్ కౌన్సిల్ మెండు వెంకట సుబ్బారావు పిలుపునిచ్చారు. శుక్రవారం ఉదయం బాపట్ల జిల్లా రేపల్లె పట్టణం న్యాయస్థానాల ప్రాంగణంలో రేపల్లె బార్ అసోసియేషన్ న్యాయవాదులతో కలిసి గోడపత్రికలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారత రాజ్యాంగాన్ని న్యాయవ్యవస్థను మానవ హక్కులను పరిరక్షించుకోవలసినటువంటి బాధ్యత న్యాయవాదులపై ఉందన్నారు. న్యాయవాదుల సంక్షేమం కోసం ఇండియన్ లాయర్స్ అసోసియేషన్ చిత్తశుద్ధితో కృషి చేస్తుందన్నారు. కార్యక్రమంలో న్యాయవాదులు దోవా రమేష్ రాంజీ,దాసరి శ్రీవల్లి, కట్టుపల్లి మేరీ,కర్ర ప్రతాప్, జమీర్, మునిపల్లి సుబ్బయ్య, పి.నాగాంజనేయులు, రేవు నాగరాజు, పమిడిపాటి భూషణం, ఒడుగు రాంబాబు, బడుగు ఫణికుమార్, క్రాంతి తదితరులు పాల్గొన్నారు.

లాటరీ పద్ధతిలో ఎంపిక

విశాలాంధ్ర–చీరాల రూరల్ : ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ స్టేషన్ చీరాలలో డిప్యూటీ కమీషనర్ ఆదేశాల మేరకు చీరాల ఇన్స్పెక్టర్ పి.నాగేశ్వరరావు ఆధ్వర్యంలో ఔత్సాహికులతో సమావేశం నిర్వహించారు.ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం విడుదల చేసిన రెస్టారెంట్ అండ్ బార్‌ల నిర్వాహణకు సంబంధించిన నోటిఫికేషన్ ను అనుసరించి చీరాల ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో ఉన్న రియల్ ఎస్టేట్, రిసార్ట్‌ల నిర్వాహకులు,ఆసక్తి ఉన్న వారితో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఇన్స్పెక్టర్ మాట్లాడుతూ రెస్టారెంట్ బార్‌ల స్థాపనకు నూతన ప్రభుత్వ విధానాలను వివరించారు.లాటరీ పద్ధతిలో ఎంపిక ప్రక్రియ ఉంటుందని తెలిపారు.ఆసక్తి ఉన్న ప్రతి ఒక్కరినీ దరఖాస్తు చేసే విధంగా ప్రోత్సహించారు. కార్యక్రమంలో సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

హెచ్ఐవిపై అపోహలు తొలగించుకోవాలి

విశాలాంధ్ర – చీరాల రూరల్ : రాష్ట్ర ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ ఆదేశాల మేరకు మహిళా మండలి ప్రాజెక్టు ఆధ్వర్యంలో చీరాల మండలం ఈపురుపాలెం పంచాయితీ పరిధిలో ఉన్న ఏపి మోడల్ స్కూల్లో ఐఈసీ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ప్రాజెక్ట్ మేనేజర్ వెంకటరావు మాట్లాడుతూ హెచ్ఐవిపై చాలా అపోహలు ఉన్నాయని వాటిని తొలగించుకోవాలన్నారు. వ్యాప్తికి గల కారణాలు తెలిపి ర్యాలీ నిర్వహించారు. కార్యక్ర మంలో వెంకట స్వామి, ఏసురాజు, రమేష్, సియోనుకుమారి, విజయ్‌బాబు, సంధ్యరాణి, శ్రీగీత, దానమ్మ, జ్యోతి, దివ్య భాను శిరీష, ప్రధానోపాధ్యాయులు జె.సరళ, విజయవాణి, సిబ్బంది పాల్గొన్నారు.

భూమిలో సేంద్రీయ కర్బనం పెంపొందించుకోవాలి

విశాలాంధ్ర–అద్దంకి: భూమిలో సేంద్రీయ కర్బనం పెంపొందించుకోవాలని కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్త డాక్టర్ వెంకటేశ్వర రెడ్డి సూచించారు. శుక్రవారం మండలంలోని ధర్మవరం రైతు సేవా కేంద్రం వద్ద ఆత్మ ప్రకాశం జిల్లా వారి సౌజన్యంతో భూసారాన్ని పెంపొందిం చుటకు తీసుకోవలసిన చర్యల పై శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో శాస్త్రవేత్త మాట్లాడుతూ భూసార పరీక్షల ఆధారంగా ఎరువుల వాడకం చేపట్టాలని సూచించారు. భూసార పరీక్షలలో మండలంలోని భూములలో సేంద్రీయ కర్బనం చాలా తక్కువ ఉంది అని భూమిలో సేంద్రీయ కర్బనం పెంపొందించడానికి పచ్చి రొట్ట పంటలు సాగు చేయాలని సూచించారు.పంట వ్యర్థాలను తగలబెట్ట కుండా భూమిలో కలియదున్నాలని సూచించారు. ప్రకృతి వ్యవసాయ మాస్టర్ ట్రైనర్ అశోక్ మాట్లాడుతూ ప్రతి రైతు కనీసం ఒక ఎకరా ప్రకృతి వ్యవసాయ పద్ధతులతో వ్యవసాయం చేయాలని సూచించారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ చావల కళ్యాణి,గ్రామ వ్యవసాయ సహాయకులు శేషయ్య,వ్యవసాయ విస్తరణ అధికారి కోటేశ్వరరావు, పంచాయతీ కార్యదర్శి నాగేశ్వరరావు, గూడాల పెద్దిరెడ్డి, చాగంటి సుధీర్ తదితరులు పాల్గొన్నారు.

పాముకాటుకు గురై వ్యక్తి మృతి

విశాలాంధ్ర–అద్దంకి : పాము కాటుకు గురై వ్యక్తి మృతిచెందిన సంఘటన మండలంలోని తిమ్మాయి పాలెంలో శుక్రవారం ఉదయం జరిగింది. గ్రామానికి చెందిన మన్నేటి వెంకటేశ్వర్లు (40) శుక్రవారం ఉదయం పశువుల మేతకు పొలం వెళ్ళగా అక్కడ పాము కలవడంతో వెంకటేశ్వర్లు తన ద్విచక్ర వాహనంపై చికిత్స నిమిత్తం అద్దంకి ప్రభుత్వ వైద్యశాలకు వచ్చి స్పృహతప్పి పడిపోయినట్లు స్థానికులు చెప్పారు. వైద్యులు అతన్ని పరీక్షించి మృతి చెందినట్లు ధృవీకరించారు. మృతుడు వెంకటే శ్వర్లకు భార్య ఇద్దరు కుమార్తెలు ఒక కుమారుడు ఉన్నారు.

రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ వైస్ చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్‌ని కలిసిన ఎస్పీ

విశాలాంధ్ర – బాపట్ల : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ వైస్ చైర్మన్,మేనేజింగ్ డైరెక్టర్ సిహెచ్ ద్వారకా తిరుమలరావు శుక్రవారం బాపట్ల పట్టణానికి విచ్చేయగా జిల్లా ఎస్పీ తుషార్ డూడి స్థానిక ఆర్టీసీ డిపో వద్ద మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు.

ప్రజాదర్బార్‌కు 135 అర్జీలు

విశాలాంధ్ర–చీరాల రూరల్ : చీరాల ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే మద్దులూరి మాలకొండయ్య ఆదేశాను సారం ప్రజాదర్బార్ కార్యక్ర మాన్ని నిర్వహించారు.ప్రజల నుండి అర్జీలు స్వీకరించి,సంబంధిత అధికారు లకు పంపి సమస్యలు పరిష్క రిస్తామని తెలిపారు.135 అర్జీలు రాగా పెన్షన్ కోసం 20 అర్జీలు,ఇళ్ల స్థలాల కోసం 110 అర్జీలు ఇతర సమస్యలపై 5 అర్జీలు వచ్చాయి.ఈ కార్యక్రమంలో టీడీపీ చీరాల మండల అధ్యక్షులు గంజి పురుషోత్తం,చీరాల మున్సిపల్ చైర్మన్ మించాల సాంబశివరావు,కారంపూడి పద్మిని,ప్రసన్న తదితరులు పాల్గొన్నారు.

ఉల్లాస్ రెండవ దశ ఒక్క రోజు శిక్షణ

విశాలాంధ్ర–బాపట్ల టౌన్ : ఉల్లాస్ రెండవ దశ ఒక్క రోజు శిక్షణ కార్య క్రమం బాపట్ల మండల మహిళా సమాఖ్య సమావేశ మందిరంలో ఒక్క రోజు శిక్షణా కార్యక్రమాన్ని ఎం.దగ్గుబాటి సురేష్ అధ్యక్షతన నిర్వహించారు. అక్షర ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా మండలంలోని వాలంటరీ టీచర్స్‌కు శిక్షణా కార్యక్రమాని ఎంపీడీఓ బాబురావు ప్రారంభించి మాట్లాడుతూ విద్యా శాఖా మంత్రి సూచన మేరకు రాష్ట్రంలో 100 శాతం అక్షరాశ్యత సాధించవలసి ఉన్నందున మండలంలోని అన్నీ డిపార్టెంట్‌ల సహకారంతో నూతన అక్షరా స్యతా కార్యక్రమం త్వరలో ప్రారంభం అవుతుందని అందరూ తమ వంతు సహకారాన్ని అందించాలని కోరారు. బాపట్ల జిల్లా నోడల్ అధి కారి మధు సూదనరావు మాట్లాడుతూ గ్రామ స్థాయిలో కార్యక్రమం విజయ వంతంగా అమలుపరచడంలో ప్రతీ అధికారి తమ వంతు సహకారాన్ని అందించాలని కోరారు. ఈ శిక్షణా కార్యక్రమానికి, ఏపీఎం, ఏపీవో, సిసిలు, వాలంటరీ టీచర్లు తదితరులు హాజరైయ్యారు.

ఘనంగా చిరంజీవి జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర – రేపల్లె : ప్రముఖ చలనచిత్ర నటుడు,పద్మ విభూషణ్ అవార్డు గ్రహీత మెగాస్టార్ చిరంజీవి 70వ జన్మదిన వేడుకలను మండలంలోని వడ్డీ వారిపాలెం గ్రామంలో పాలంకి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి.ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ వడ్డీ లక్ష్మీజి, మాజీ సర్పంచ్ వడ్డీ శ్రీనివాసరావు,రేపల్లె నియోజకవర్గ జనసేన పార్టీ లీగల్ అడ్వైజరీ సభ్యుడు ఆళ్ళ సూరిబాబులు సంయుక్తంగా కేక్ కట్ చేసి చిరంజీవికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. వడ్డీవారిపాలెం న్యాయవాది గుడిపల్లి రవి కుమార్,మాజీ ఆర్మీ ఉద్యోగి పద్యాల కుటుంబరావు, పాల్గొన్నారు.

విశాలాంధ్ర epaper.visalaandhra.com శనివారం 23 । ఆగస్టు । 2025

కూలీ ఒప్పందం అంగీకారానికి సహకరించాలి

ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి బత్తుల శామ్యూల్

విశాలాంధ్ర - బాపట్ల టౌన్ : ది బాపట్ల టౌన్ కిరాణా అండ్ సిమెంట్ ముఠా వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ అసోసియేషన్ వారికి రానున్న రెండు సంవత్సరాల కాలానికి కూలీ ఒప్పందం గురించి అసోసియేషన్‌తో అంగీకారానికి సహకరించాలని బాపట్ల కార్మిక శాఖ అధికారి సాయి జ్యోతికి ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి బత్తుల శామ్యూల్,ముఠా వర్కర్స్ యూనియన్ నాయకులుతో కలసి అర్జీ అందించారు.కొత్త కూలి ఒప్పంద అమలుకు అసోసియేషన్‌తో సంప్రదింపులు జరిపి అంగీకారానికి సహకరించాలని బాపట్ల కార్మిక శాఖ కార్యాలయం ఇన్చార్జ్ జూనియర్ అసిస్టెంట్‌ను కోరారు.ఈ సందర్భంగా శామ్యూల్ మాట్లాడుతూ గత 40 సంవత్సరాలుగా బాపట్ల కిరాణ మర్చంట్ అసోసియేషన్ హెూల్సేల్ దుకాణాలు,పట్టణ కిరాణా సిమెంట్ ముఠావర్కర్స్ యూనియన్ ఎత్తుబడులు,దిగుబడులు చేస్తూ జీవనం సాధిస్తున్నారన్నారు.ఈ క్రమంలో ప్రతి రెండు సంవత్సరాలకు ఒకసారి పాత కూలీపై కొత్త కూలి ఒప్పందం చేసుకోవడం జరిగిందన్నారు.నూతన కూలీ ఒప్పందం అమలుకు ఈనెల 8న తేదీన,19 తేదీన మర్చంట్ అసోసియేషన్ వారితో కలిసి సంప్రదింపులు చేశారనన్నారు.యూనియన్ వారు అసోసియేషన్ ఒప్పందానికి అంగీకరించకపోవడం వలన యూనియన్ దృష్టికి విన్నవించుకున్నారు. కావున కొత్త ఒప్పందం ప్రకారం అమలును పారిశ్రామిక వివాదాల చట్టం కింద ఇచ్చిన మా అర్జీని పరిశీలించి కార్మికులకు న్యాయం చేయాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో ముఠా వర్కర్స్ యూనియన్ నియోజకవర్గ అధ్యక్షుడు మామిడి బత్తుల అశోక్,అధ్యక్షులు ముత్తిరెడ్డి నాగేశ్వరరావు,కార్యదర్శి ముత్తిరెడ్డి శ్రీనివాసరావు పాల్గొన్నారు.

మార్టూరులో తొలిసారిగా మొక్కల నర్సరీ ప్రారంభం

- అక్టోబర్ నుండి పంపిణీకి సిద్ధం కానున్న పలు రకాల మొక్కలు

విశాలాంధ్ర-మార్టూరు : మార్టూరు పరిసర మండలాల రైతులకు అవస రమైన ఉద్యానవన అటవీ సంబంధమైన, మెడిసినల్ ప్లాంట్‌లను రైతు లకు జిల్లా అటవీ శాఖ త్వరలో అందుబాటులోకి తీసుకురానుంది. మండలంలోని బబ్బేపల్లి, రాజుగారిపాలెం గ్రామాల మధ్య లో గల అటవీ శాఖకు చెందిన ప్రదేశంలో గత రెండు నెలల క్రితం ఉపాధి హామీ పథకం సిబ్బంది పర్యవేక్షణలో నర్సరీ ప్రారంభించినట్లు ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ రమేష్ బాబు తెలిపారు.ఇప్పటివరకు మండలం లోని కోలల పూడి, బొల్లా పల్లి, మార్టూరు, ద్రోణాదుల, తాటివారిపాలెం తదితర గ్రామాలలో మామిడి తోటలు రైతులకు లాభదాయకంగా ఉన్నాయి. వలపర్ల ప్రాంత ంలో డ్రాగన్ ఫ్రూట్ పంటను ఇటీవల బాగా సాగు చేస్తున్నారు.అన్ని రకాల పంటలకు భూమి అనుకూలంగా ఉన్నప్పటికీ రైతులకు అవసర మైన ఇతర మొక్కల పెంపకం కోసం ప్రైవేటు వ్యక్తులు లేదా నర్సరీలపై ఆధారపడి రావాల్సి వస్తుంది. అటవీ శాఖకు సంబంధి ంచిన నర్సరీలు జె.పంగు లూరు మండలం ముప్పవరం గ్రామం, కొత్తపట్నం, బాపట్ల తదితర దూర ప్రాంతాలలో ఉండటం చేత రైతులకు మొక్కలు తెచ్చుకోవడం వ్యయ ప్రయాస లతో కూడుకోవటంతో పెంపకం అంతంత మాత్రమే ఉండటం గమనార్హం.ఈ క్రమంలో ఈ సంవత్సరం మొదటి సారిగా బబ్బేపల్లి గ్రామంలోని నర్సరీలో వివిధ రకాల చెందిన 40,000 మొక్కలను అక్టోబర్ నుండి రైతులకు ఉచితంగా పంపిణీ చేసేందుకు అటవీ శాఖ,ఉపాధి హామీ సిబ్బంది సిద్ధం చేస్తున్నారు. ప్రస్తుతం ఉసిరి, నేరేడు, మారేడు, చింత, జామ, సీతాఫలం, నిమ్మ, వేప, వెదురు మొక్క లతో పాటు మెడిసినల్ ప్లాంట్ అయిన అవిశ మొక్కలను రైతులకు పం పిణీ చేయడానికి సిద్ధం చేస్తున్నారు.ఎక్కువ భూమిలో సాగు చేసే రైతు లకు స్థానిక ఎంపీడీ ద్వారా అనుమతి పత్రం తీసుకొస్తే మొక్కలు రైతు లకు ఉచితంగా పంపిణీ చేయనన్నట్లు ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ రమేష్ బాబు తెలిపారు. సమయాభావం వలన ప్రస్తుతం పదిరకాల మొక్కలు మాత్రమే ఈ సంవత్సరం రైతులకు పంపిణీ చేయగలుగుతున్నా మని వచ్చే సంవ త్సరం నుండి రైతుల అభిప్రాయాలు, సలహాలు, సూచనలు తీసుకొని వారి అవసరానికి తగినట్లుగా నర్సరీలో మొక్కల పెంపకం చేపట్టనున్నట్లు ఆయన తెలిపారు.

- మొక్కల సాగు ఆదాయంతో పాటు పర్యావరణానికి దోహదపడుతుంది : ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ రమేష్ బాబు మార్టూరు పరిసరాల మండలాలలోని రైతులకు పలు రకాల మొక్కలు అందుబాటులోకి తీసుకురావడం సంతోషంగా ఉందని ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ రమేష్ బాబు తెలిపారు.ఈ పంటల సాగుతో ప్రతి సంవత్సరం పండ్ల ద్వారా ఫల సాయంతో పాటు దీర్ఘకాలంలో మంచి ఆదాయం సమకూరుతుందన్నారు.వచ్చే సీజన్ నుండి టేకు,ఎర్రచందనం,చందనం తదితర మొక్కలను అందుబాటులోకి తీసుకొస్తామన్నారు. బొబ్బేపల్లి రాజుగారిపాలెం గ్రామాల పరిధిలో విస్తరించి ఉన్న కొండ చుట్టూ గల అటవీ భూమిలో మొక్కలను పెంచి అటవీ ప్రాంతాన్ని అభివృద్ధి చేస్తామన్నారు.అటవీ భూములు ఆక్రమించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటమన్నారు.

అభివృద్ధి...మా లక్ష్యం

విశాలాంధ్ర - చీరాల టౌన్ : చీరాల ఎన్.ఆర్.పి.యం హైస్కూల్ వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాల్లో భాగంగా ఎన్‌ఆర్పియం హైస్కూల్ టీచర్స్ కూర్చొనుటకు రూ.6,500లు విలువ గల

10 కుర్చీలను యాజమాన్యానికి అందజేశారు. వారు మాట్లాడుతూ ప్రతి అభివృద్ధి కార్యక్ర మంలో వాకర్స్ అసోసియేషన్ ముందు ంటుంది తెలియజేశారు. విద్యార్థులను గొప్ప స్థాయికి తీసుకువచ్చే ఉపాధ్యాయులకు కుర్చీలు బహుకరణ చేయడం ఎంతో సంతోషకరమని తెలిపారు. కార్యక్రమంలో పోలుదాసు రామకృష్ణ,చారగుళ్ళ గురుప్రసాద్, గ్రంథి నారాయణమూర్తి, శీరాం రమేష్, జి.వై.ప్రసాద్, రంగా హనుమంత రావు, హెడ్ మాస్టర్ బి.సాల్మన్, టీచర్స్ సురేష్, విద్యార్థులు పాల్గొన్నారు.

డ్రగ్స్ నివారణపై విద్యార్థులకు అవగాహన

విశాలాంధ్ర - కొరిశపాడు : మండలంలోని మేదరమెట్ల రాధా గీతం హై స్కూల్‌లో డ్రగ్స్‌పై విద్యార్థులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. బాపట్ల జిల్లా ఈగల్ టీమ్ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ వారి ఆదేశాల మేరకు బాధ్యతగల సమాజానికి అవగాహన కల్పించాలన్నారు.విద్యార్థులకు డ్రగ్స్ వద్దు బ్రో అని నినాదంతో స్క్రీన్‌పై డిజిటల్ ప్రొజెక్టర్‌తో అవగాహన కల్పించారు. మేదరమెట్ల ఎస్సై మహమ్మద్ భాష,ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

సేంద్రీయ సాగు పద్ధతులపై అవగాహన

విశాలాంధ్ర - చీరాల రూరల్ : మండలంలోని బుర్లవారిపాలెం గ్రామంలో సేంద్రియ సాగు పద్ధ తులలో కూరగాయలు పండించే విధానం గురించి అవగాహన కార్యక్రమం ఆత్మ,వ్యవసాయ శాఖల సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ

కార్యక్రమంలో ఏపి సీఎన్ఎఫ్ఎన్ఎఫ్ఏ లక్ష్మీ ప్రసన్న మాట్లాడుతూ కూరగాయల పంట వేసే ప్రతి రైతు పంటలకు విత్తన శుద్ధి చేసుకుని నాటు కోవాలని సూచించారు.అనంతరం ద్రవ జీవామృతంతో పంటను వృద్ధి చేయా లని తెలిపారు.పంటలకు పురుగు సోకినప్పుడు అజ్ఞాస్త్రంను పిచికారి చేసి పంటను కాపాడుకోవచ్చని తెలిపారు.చీరాల మండల వ్యవసాయ అధికారి పి.నిర్మలా దేవి మాట్లాడుతూ రైతులు పంట కాలానికి ముందు ఆవు పేడతో ఘనజీవామృతం తయారు చేసుకొని వాడుకున్నట్లయితే రసాయన ఎరువుల వాడకాన్ని తగ్గించి ఖర్చును అదుపు చేసుకోవచ్చునని తెలిపారు.ఈ కార్యక్రమ ంలో ఆత్మ బిటిఎమ్ జ్యోతి,విఏఏ నీలిమ,సిబ్బంది,రైతులు పాల్గొన్నారు.

తూర్పు సత్రం ఛైర్మన్‌కి సన్మానం

విశాలాంధ్ర - బాపట్ల టౌన్ : బాపట్లలో ఎంతో ప్రసిద్ధి చెందిన సత్రం తూర్పు సత్రం పేరం గరుడాచలం నాయుడు సత్రంకి ఛైర్మన్‌గా ఉమ్మడి గుంటూరు జిల్లా జనసేన పార్టీ కార్యదర్శి గుంటుపల్లి తులసికుమారి ఎన్నికైనందున్న బాపట్ల నియో జకవర్గ జనసేన పార్టీ శ్రేణుల ఘనంగా సత్కరించారు.ఆమె ఈ పదవి రావడానికి కృషి చేసిన రాష్ట్ర సీఎం చంద్రబాబు నాయుడుకి, డీప్యూటీ కొణిదెల పవన్ కళ్యాణ్ కి స్థానిక ఎమ్మెల్యే వేగేశన నరేంద్రవర్మ రాజుకి ఆమె ధన్యవాదాలు తెలిపారు.

రైతుల శ్రేయస్సే ప్రభుత్వ ధ్యేయం

విశాలాంధ్ర - నిజాంపట్నం : రైతుల శ్రేయస్సే ప్రభుత్వ ఆశయం అని జడ్పీటీసీ సభ్యులు నర్రా సుబ్బయ్య అన్నారు.శుక్రవారం నిజాంపట్నం పీఏసీఎస్ ఆవరణలో నిర్వహించిన సబ్సిడీపై ఎరువుల పంపిణీ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా ఆయన పాల్గొని రైతులకు ఎరువులు అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతుల సంక్షేమం,అభివృద్ధి కోసం కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందని దానిలో భాగంగా వ్యవసాయ రంగం మరింత అభివృద్ధి చెందేలా చేయడంతో పాటు రైతులు ఆర్థికంగా బలోపేతం అయ్యే దిశగా ప్రభుత్వం చర్యలు చేపడుతుందన్నారు.మంత్రి అనగాని సత్యప్రసాద్, టీడీపీ నేత అనగాని శివప్రసాద్‌ల చొరవతో ఎరువుల కొరత లేకుండా నిజాంపట్నం పీఏసీఎస్‌కు సరిపడ ఎరువులను తెప్పించడం జరిగిందని రైతులందరూ సబ్సిడీపై ఈ ఎరువులను తీసుకువెళ్లాలని చెప్పారు.పీఏసీఎస్ అధ్యక్షులు నరేష్ యాదవ్ మాట్లాడుతూ పీఏసీఎస్ ద్వారా రైతులకు అందిస్తున్న తక్కువ వడ్డీ పై రుణాలు, ఎరువులు, ఇతర సేవలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. జీడీసీసీ బ్యాంకు మేనేజర్ బి.రవికిరణ్ మాట్లాడుతూ రైతులు తీసుకున్న రుణాలను సకాలంలో సక్రమంగా చెల్లించడం ద్వారా వడ్డీ రాయితీ పొందవచ్చని అలాగే కొత్త రుణాలు తీసుకునే అవకాశం ఉంటుందని తెలిపారు.మండల వ్యవసాయ అధికారి సీహెచ్.విజయరాజు మాట్లాడుతూ మండలంలో ఎరువుల కొరత లేదన్నారు.రైతులు తప్పనిసరిగా ఈ-పంట నమోదు చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో బీసీ సంఘం యువజన జిల్లా అధ్యక్షుడు పచ్చపట్ల గంగరాజు, లంకె మీరయ్య,టీడీపీ టౌన్ అధ్యక్షులు ఖాదర్ బాబు, పీఏసీఎస్ జీడీసీసీ బ్యాంకు సిబ్బంది,రైతులు పాల్గొన్నారు.

సమృద్ధిగా..ఎరువులు,పురుగు మందులు

విశాలాంధ్ర - బాపట్ల : ఎరువులు,పురుగు మందులు బాపట్ల జిల్లాలో సమృద్ధిగా ఉన్నాయని జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళి తెలిపారు. ఎరువులు, పురుగు మందుల విక్రయాలపై వ్యవసాయ శాఖ మంత్రి అచ్చం నాయుడు, ఏపీ చీఫ్ సెక్రటరీ విజయానంద్ కలిసి అమరావతి నుంచి అన్ని జిల్లాల కలెక్టర్లతో వీక్షణ సమావేశం నిర్వహించారు.రుతుపవనాలు ముందుగా రావడం,విస్తారంగా వర్షాలు కురిసి కృష్ణా నది వరద ప్రభావంతో పంటల సాగు విస్తీర్ణం పెరిగిందని మంత్రి,సిఎస్‌లకు కలెక్టర్ వెంకట మురళి వివరిం చారు.జిల్లాలో 76 వేల హెక్టార్లలో పంటల సాగు ప్రారంభమైందన్నారు.ప్రతి ఏటా ఆగస్టులో చేపట్టే పంటల సాగు కంటే అదనంగా 22 వేల 898 హెక్టార్లలో పంటలు వేశారని తెలిపారు. మెట్ట ప్రాంతాల్లో సైతం పంటల సాగు మొదలయ్యిందని వివరించారు.577 మెట్రిక్ టన్నుల ఎరువులు,పురుగు మందులు ఉన్నాయని ఆర్ఎస్కే లలో ఉంచామన్నారు.ఐఎఫ్ఎంఎస్‌లో నమోదు చేయకపోయినప్పటికీ రైతుల అవసరార్థం ముందుగానే విత్తనాలు,ఎరువులను రైతులకు పంపిణీ చేశామన్నారు.క్షేత్ర స్థాయిలోనూ పరిశీలన చేశామన్నారు.ప్రైవేట్ దుకాణాలలోనూ సమస్య లేకుండా అన్ని చర్యలు తీసుకున్నామని వివరించారు. రైతులకు యూరియా అందుబాటులో ఉందని కలెక్టర్ స్పష్టం చేశారు.కృత్రిమ కొరత సృష్టించడానికి వ్యాపారుల ప్రయత్నిస్తే క్రమశిక్షణ చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.రైతులకు అవసరమైనన్ని ఎరువులు,పురుగుమందులు,విత్తనాలు అన్ని గ్రామాలలో సిద్ధంగా ఉన్నాయని చెప్పారు. తాసిల్దార్,మండల వ్యవసాయ శాఖ అధికారి,సబ్ ఇన్స్పెక్టర్ లను కమిటీగా నియమిస్తున్నట్లు చెప్పారు.ఈ కమిటీ గ్రామాలలో పర్యటిస్తుందన్నారు. అక్రమ నిల్వలు,అక్రమ వ్యాపారాలపై పరిశీలన చేస్తుందని తెలిపారు.ఈ సమావేశంలో ఇంచార్జి సంయుక్త కలెక్టర్, డిఆర్ఓ జి.గంగాధర్ గౌడ్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి సుబ్రహ్మ ణ్యేశ్వరరావు, అనుబంధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.